## పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని
మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310
Postal Concession: HSF/789./2009-11, DT. 7.1.2009.

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :10 సంచిక: 11 హైదరాబాద్ 2011 మార్చి పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# వెంకట్రావ్‌పేటలో బాబా సహవాస్

**ఏప్రిల్ 24, ఉ. 7 నుండి 2 గంటల వరకు.**

ఆదిలాబాద్‌జిల్లా లక్సెట్టిపేటకు సమీపంలోని వెంకట్రావుపేట గ్రామంలో క్రొత్తగా నిర్మించిన మెహెర్‌బాబా సెంటర్ భవన ప్రాంగణాన్ని ఏప్రిల్ 24న లాంఛనంగా ప్రారంభించి, బాబా ప్రేమికులకు అంకితమివ్వనున్నామని స్థానిక సెంటర్ అధ్యక్షులు శ్రీ జి.ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 24, ఆదివారం ఉ.7 నుండి 2 గంటలదాకా ప్రత్యేక బాబా సహవాస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శ్రీ ప్రకాశరావు తెలిపారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు. ప్రతి ఏటా అవతారుని అమరతిథికి ఈ గ్రామం నుండి సుమారు 500 మంది బాబా ప్రేమికులు హాజరవుతున్నారని శ్రీ కిషన్‌రావు, కరీంనగర్ బాబా సెంటర్ కార్యదర్శి తెలియజేస్తున్నారు. సుమారు 22 సంవత్సరాల క్రితం తాను శ్రీ జి.ప్రకాశరావు గారిని మెహెరాబాద్‌కు బాబా వారి దర్శనార్థం తీసుకెళ్ళానని, నాటి నుండీ ప్రతిఏటా బాబా దర్శనార్థం మెహెరాబాద్‌కు వెళ్తున్న ప్రకాశరావు గత దశాబ్దన్నర కాలంగా తనతోపాటు అనేక మందిని ప్రతిఏటా మెహెరాబాద్‌కు తీసుకెళ్తున్నారని శ్రీ కిషన్‌రావు పేర్కొన్నారు. నేడు వెంకట్రావు పేటలో ఏర్పాటుచేసిన బాబా సహవాస్‌కు బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వాహకులను ప్రోత్సహించాలని శ్రీ కిషన్‌రావు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు శ్రీ ఎన్. కిషన్ రావు, ఫోన్- 98490- 59476 సంప్రదించగలరు.

# మెహెర్‌బాబా కదిరి కేంద్రంలో సహవాస్

అనంతపురం జిల్లా కేంద్రం నుండి సుమారు 100 కిమీ దూరంలో గల కదిరి పట్టణంలో **23.07.011** నుండి మూడు రోజుపాటు అవతార్ మెహెర్‌బాబా ప్రేమికుల సహవాస్ కార్యక్రం ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

# ఎస్.ఎమ్.ఎస్ పంపండి

మీ చిరునామాలో మార్పులూ- చేర్పులు, మెహెర్‌బాబా ప్రచురణలకు సంబందించి మరేదైనా సంక్షిప్త సమాచారం పంపాలనుకుంటే మీరు నేరుగా మా మొబైల్ ఫోన్- 9959553218కు ఎస్.ఎం.ఎస్. పంపండి!! తక్షణ సమాధానం పొందవల్సింది.

"మెహెర్‌బాబా మాసపత్రికను www.srimeherbaba.com లోనూ సందర్శించండి.





# బాబా సందేశం

**నీ గురించి నీవు దిగులుపడకుంటే,**
**నేనే నీ గురించి ఆలోచిస్తాను.**
**When you don't worry for yourself,**
**I have to worry for you.**

**- MEHER BABA**

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

*వ్యవస్థాపకులు:*
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

# లోపలి పేజీలలో...

| | |
|---|---|
| 1. సంపాదకీయం | 5 |
| 2. మంత్రవాది శ్రీరామమూర్తి | 6-13 |
| 3. కేశవ్ నారయణ్ నిగం | 14-18 |
| 4. బాబా సెంటర్ల నిర్వహనకై 10 సూత్రాలు | 19 |
| 5. లార్డ్ మెహెర్ | 20-23 |
| 6 సర్వవరం బంగళా | 24-27 |
| 7. నాగపూర్ అఖిల భారతీయ ప్రేమ సమ్మేళన్ | 28-29 |
| 8. మామాటలు | 30-35 |
| 9. బాటసారులు | 36-37 |
| 11. జీవిత సభ్యులు | 38 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం

**2011 జూలై 31 ఉ. 6 గంటల నుండి సా. 6 గంటల దాకా**

మెహెరస్థాన్ ధర్మశాల 6వ వార్షికోత్సవం జూలై 31న కొవ్వూరులో ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్రీ వై.యస్.రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల దాకా పలు విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు శ్రీ రావు తెలిపారు.

# శ్రీనిబాబు ఆన్‌లైన్ పాఠాలు

చెన్నైలో వుంటున్న బాబా ప్రేమికులు శ్రీ శ్రీనిబాబు నిర్వహిస్తున్న కళారంజని స్కూలు ఆఫ్ మ్యూజిక్ ద్వారా ఆన్‌లైన్‌లో అసక్తిగలవారికి బాబా సంగీత భరిత భజన కార్యక్రమాలు “ s ĄV ¾d Ÿq •³ T¢ Ô ȓ b Ís Ą. € d Ÿ Þ \ y s Ą 0 9 8 4 1 1 9 5 2 7 3 , **ఇ-మెయిల్ –** srinimusic@gmail.com సంప్రదించగలరు.

# నోరి వారింట మెహెర్ ఏకనామం..

నోరి మెహెర్ చంద్ గారి ఇంట్లో మెహెర్‌బాబా వారి ఏకనామం 2011 మార్చి 20 ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా ఏర్పాటు చేశారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరు కావల్సిందిగా శ్రీ నోరి మెహెర్‌చంద్ (092465 86261) కోరుతున్నారు.

---

# కంకల్ సెంటర్ 30 వ వార్షికోత్సవం

కంకల్ సెంటర్ 30 వ వార్షికోత్సవాన్ని మార్చి 13, ఆదివారం ఘనంగా జరిగింది. శ్రీయుతులు రాఘవరెడ్డి, రాంచందర్‌లు సహవాస్‌ని చక్కగా నిర్వహించారు.

బాబా పాటలకు అనుగుణంగా, చిరంజీవి స్నిగ్ధ చక్కగా నృత్యం చేసింది.

బాబా ప్రేమికులు నోరి హనుమంతరావు, ప్రసాదరాజు, తోట నాగేశ్వరరావు, శ్రీ పి.యస్.కె.శర్మ బాబా సందేశాలు వినిపించారు.





# సంపాదకీయం — మెహెర్ మన్ ఆరతి....

బాబా ప్రేమికులందరూ, వారి వారి బాబా కేంద్రాలలో మెహెర్‌బాబా 117వ జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 25న ఘనంగా జరుపుకున్నట్లు పత్రికా ప్రకటనలు, కార్యక్రమ వివరాలతో అందంగా అచ్చువేయించిన ఆహ్వాన పత్రాలు పంపారు. నగర సంకీర్తన కార్యక్రమంతో పాటు, భజనలు, నృత్యాలు, లఘు నాటికలు, బాబా వారి సందేశాలపై ప్రసంగాలుతో ఎంతో వేడుకగా, బాబా జన్మ దిన వేడుక సంబరాలు మిన్నంటేలా జరుపుకున్నామని తెలియజేశారు. ఈ విషయంలో బాబా సెంటర్‌ల కార్యదర్శులు, ఇతర కార్యనిర్వాహక సభ్యులందర్నీ పేరు పేరునా అభినందించాలి. ఈ సందర్భంగా బాబా చెప్పిన సందేశాన్ని ఓ మారు మననం చేసుకుందాం.

అది 1952వ సంతవత్సరం. ఓ రోజున మధుసూధన్‌ని మెహెరాబాద్‌కు రమ్మనమని బాబా కబురు పంపారు. అలా వెళ్ళిన వానితో – నీ పేరేమిటి? అని అడిగారు. ఆశ్చర్యపడ్డాడాయన. ఎందుకంటే బాబాకు మధుసూధన్ అత్యంత సన్నిహితుడు కదా..సరే...తన పేరు 'మధుసూధన్' అని చెప్పాడు.

నా పేరు మెహెర్‌బాబా. నీ పేరేమో .. మధుసూధన్. నీవూ – నేనూ చాలా భాగం ఒకేలాగా వున్నాం కదా? ఈ రెండు రకాల పేర్లు ఏమిటి? అని బాబా ప్రశ్నించారు. ఈ పేర్లు మన మనస్సుకు సంబంధించిదని బాబా తిరిగి ఆయనతో అన్నారు. 'మనస్సు" అంటే ఏమిటి? దీని గురించి వివరిస్తూ ..'మనస్సు' గత జన్మ సంస్కారాలతో నిండిన ఒక భండాగారం అని బాబా అన్నారు. నేను ఈ ప్రపంచాన్ని సృష్టించాను. కానీ సంస్కారాలను మాత్రం నీవే సృష్టించుకున్నావు, అని అన్నారు. నాకు నా ప్రేమికులు ఆరతి యిస్తారు. ఆ ఆరతిలో వారి మనస్సు నాకు అర్పించాలని నేను కోరుకుంటాను. ఐతే, ఆరతిలో వారు – ఒక్క మనస్సును తప్పించి, నేను సృష్టించిన ఈ సమస్త సృష్టిలోని వస్తువులను, విషయాలన్నింటినీ ప్రస్తావిస్తారు అని బాబా అన్నారు. ఆ దరిమలా అవతారుని సూచనల మేరకు... మధుసూదన్ ..హిందూస్తానీ తోడి రాగం, ఆది తాళంలో **'జహా కల్పనా' ....."మెహెర్ మన్ ఆరతి స్వీకారో"** అని ఆరతి రాసి అవతారుని ఎదుట ఆలాపించారు. బాబా ఆమోదం తెలిపాక, అవతారుని ప్రేమికులకు ఆ ఆరతిని అంకితమిచ్చారు. ఈ ఆరతిని 1960లో బాబా గురు ప్రసాద్‌లో వున్న సమయంలో తొలిసారిగా మధుసూధన్ దంపతులు– బాబా ఎదుట గానం చేశారు. ఆనాడు బాబా వారి చేత ఈ ఆరతిని ఏడు సార్లు పాడించుకున్నారు. వారు ఆరతిని ఆలాపించే సమయంలో బాబా తన రెండు చేతులు జోడించి నిలబడే వున్నారు.

మనం సంకీర్తనలు ఎన్ని చేస్తున్నా, అవతారుని ఇచ్ఛ ప్రకారం .... మన మనస్సును అవతారునికి అంకితమిచ్చేలాగా ప్రయత్నించుదాం. బాబా మెచ్చిన, మధుసూధన్ రాసిన ఆరతి **జహా( కల్పనా** ... మరోమారు అర్థంచేసుకుంటూ ఆలాపించుదాం...

నివాళి..

# మంత్రవాది శ్రీరామమూర్తి



శ్రీ మంత్రవాది శ్రీరామమూర్తి గారు మెహెర్‌బాబా పరిధిలోకి ఎలా వచ్చారు? బాబాతో వారికి గల అనుభవాలు, అనుభూతుల గురించి మెహెర్‌బాబా పాఠకుల కోసం, ప్రత్యేకంగా భావి తరాల యువత కోసం తెలియజేసేందుకు 2000 సంవత్సర ప్రథమార్థంలోనే మేం అయన్ను కల్సి అనేక విషయాలు సేకరించాం. శ్రీ మంత్రవాది తన గురించి పలు కోణాల్లోంచి ఎంతో ఓర్పుగా, తీరికగా చెప్పారు. తన గురించి చెప్పుకోవడమంటే సుతరామం ఇష్టపడని శ్రీ మంత్రవాది మనస్సు విప్పి **'మెహెర్‌బాబా'** పత్రిక కోసం అనేక ఆసక్తికర విషయాలు చెప్పారు. ఈ విషయ సేకరణ కోసం వరుసగా మూడు రోజులలో రమారమి ఏడుగంటలు పట్టింది. సమయాభావం, మా వ్యక్తిగత హడావిడులు తప్పిస్తే, ఆయన నుండి తెలుసుకోవలసిన విషయాలు ఇంకా అనేకం వున్నాయి.

ఆయనతో జరిపిన ఇంటర్వ్యూ వివరాలన్నింటినీ ఉన్నది ఉన్నట్లుగా **మెహెర్‌బాబా సంచికలో, అనంతరం నమే భక్తః ప్రణశ్యతి** గ్రంథంలో ప్రచురించడమైంది. మెహెర్‌బాబా మాస పత్రికలో వారి ఇంటర్వ్యూ విషయాలు యథాతథంగా





ప్రచురితమయ్యాక, శ్రీ మంత్రవాది మాకు **జైబాబా** చెప్పి చక్కని ఆలింగనం ఇచ్చారు.

వ్యక్తిగతంగా చెప్పుకోవాలంటే - శ్రీ మంత్రవాది ఒక గొప్ప కవి, గాయకుడు, చిత్రకారుడు, నటుడు, న్యాయవాది, అన్ని క్రీడలు- ఆటలలో ఆరితేరిన వాడు. అయితే, ఆయన గొప్పదనం గురించి ఆయనకే ఏమీ తెలియదని, ఆయన ఏ విషయాన్ని పెద్దగా పట్టించుకోరని, శ్రీ మంత్రవాది గురించి ప్రస్తావిస్తూ, ఆయన సమకాలీనులు నేటికీ అంటుంటారు.

ఇది వాస్తవం. కాగా, 2011 ఫిబ్రవరి 1న, మెహెరాబాద్‌లో అవతారుని 42వ అమరతిథికి హాజరయి, తిరుగు ప్రయాణంలో అకస్మాత్తుగా కారు ప్రమాదానికి గురై ఆయన అవతారుని దరి చేశారు. ఈ సందర్భంగా మెహెర్‌బాబా పాఠకుల కోరిక మేరకు అ మహనీయునికి నివాళిగా గతంతో అచ్చయిన వారి ఇంటర్వ్యూను తిరిగి ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించండి.

మెహెర్‌బాబాను కలియుగావతారునిగా ప్రేమించి ఆరాధించే శ్రీ మంత్రవాది, మెహెర్‌బాబా పరిధిలోకి ఆయన ఎలా వచ్చారో ఇకపై వారి మాటల్లోనే తెలుసుకుందాం.

**"1958 ప్రాంతంలో,** ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో వున్న మార్కాపురంలో నేను న్యాయవాదిగా ప్రాక్టీసు చేసుకుంటున్నాను. అంతక్రితం సినిమాల్లో హీరో వేషాలు వేస్తూ చాలా బిజీగా వున్నాను. ఆ తర్వాత ఆ రంగం విడిచిపెట్టి చెన్నపట్నం నుండి మార్కాపురం చేరాను.

అయితే 1960 ప్రాంతంలో నా ఆరోగ్యం పాడైంది. డాక్టర్లు పలు పరీక్షలు గట్రా చేసి, ప్రస్తుతానికి విశ్రాంతి అవసరమన్నారు. ఆ సమయంలోనే అంటే 1962లో, మెహెర్‌బాబా పూనేలో దర్శనం ఇస్తున్నారు, అందుకోసం టిక్కెట్లు రిజర్వు చేయిస్తున్నాను, నన్నూ రమ్మనమని యంబిజి శాస్త్రి నాకు టెలిగ్రాం ఇచ్చారు. కానీ, నా ఆరోగ్య కారణాల దష్ట్యా, నేను రాలేనని చెప్పాను. ఆ తర్వాత 1963లో మా మకాం గుంటూరుకు మార్చాం. యంబిజి కూడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పంచాయతీరాజ్ శాఖ)గా గుంటూరుకు బదిలీపై వచ్చాడు.

యంబిజి గుంటూరు వచ్చే సరికి, శ్రీ రమణయ్య, శ్రీ మాజేటి రామ్మోహనరావు తదితరులు గుంటూరులో బాబా సెంటర్ ఏర్పాటు చేసి, భజనలు, సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆ ఏడాది గుంటూరులో బాబా జన్మదినోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి, బాబా సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్మమాలకు నేను చాలా ఫోటోలు తీశాను. ఆ రోజుల్లో గుంటూరులో నేనొక

ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాను. ఫోటోలు తీస్తుండేవాడిని.

గుంటూరులో జరిగే పలు బాబా కార్యక్రమాలకు ఫోటోలు తీస్తుండేవాడిని.

అప్పటికి బాబాపై నాకు ఎలాంటి అభిప్రాయం లేదు. ఇదిలావుంటే ఒక రోజున బాబా సెంటర్‌లో శ్రీ రమణయ్య నాచేత పశ్చాత్తాప ప్రార్థన చదివించారు. తొలిసారిగా ఆ ప్రార్థన చదువుతున్నంతసేపూ, నా మనస్సు ఆర్ద్రమైంది. “నా కోసమే ఈ ప్రార్థన వ్రాశారా? – అని ప్రార్థన చదువుతున్నంతసేపూ– నాలో నేను పూర్తిగా కరిగి పోయాను. ఒకటే ఏడుపు. ఆ అనుభవం చెప్పనలవి కానిది అనొచ్చు. ఇది ఇలావుంటే, 1965 మే ఒకటో తేదీ నుంచి 6వ తేదీ వరకూ మెహెర్‌బాబా పూనేలో దర్శనమిస్తున్నారని తెలిసింది. అంతక్రితం అంటే 1965 ఫిబ్రవరి 25న బాబా జన్మదిన వేడుకల సందర్భంగా గుంటూరులో పెద్ద సంబరాలు, ఊరేగింపు నిర్వహించారు. ఆ కార్యక్రమంలో నేను ఎన్నో ఫోటోలు తీశాను. ఆ ఫోటోలు రెండు ఆల్బంల నిండా వచ్చాయి. పూనేకు వెళ్ళినప్పుడు, ఆ ఫోటో ఆల్బంలు రెంటిని బాబాకు అందించాలని సిద్ధం చేశాం.

ఈ దఫా బాబా దర్శన కార్యక్రమానికి నేనూ బయలుదేరాను. మా కుటుంబ సభ్యులందరం– నాతో కలిపి సుమారు 40 మంది దాకా అయ్యారు. మా అందరి ఖర్చులన్నీ యంబిజీనే భరించాడు. మేం కాకుండా గుంటూరుకు దగ్గర్లోని పెదకాకాని గ్రామం నుండి కొంతమంది బయలుదేరారు. ఒక స్పెషల్ రైలు విజయవాడ నుండి బయలుదేరింది. మా అందరితోపాటు శ్రీ రమణయ్య గారు కూడా వున్నారు. అందరం విజయవాడ నుండి సికింద్రాబాద్ చేరాం. మా భోగీలను సికింద్రాబాద్ నుండి పూనే వెళ్ళే రైలుకు అటాచ్ చేశారు. రైలు బయలుదేరబోతోంది. ఇంతలో ఏమైందంటే, మాతో వచ్చిన పెదకాకాని గ్రామస్తులు కనబడ లేదు. వాళ్లకు తెలుగు తప్ప మరో భాష రాదు. యంబిజి ఎంతో బాధపడ్డాడు. ఆందోళన చెందాడు. రమణయ్య గారైతే, భయం వద్దు– అంతా బాబానే చూసుకుంటాడులే! అంటున్నారు.

అయినా, తానేదో పొరపాటు చేసినట్లు యంబిజి బాధపడుతున్నాడు. తనతో తీసుకు వచ్చిన వాళ్ళని సక్రమంగా తీసుకెళ్ళలేక పోతున్నానని యంబిజి ఆలోచన– ఆందోళన.

సికింద్రాబాద్ నుండి రైలు బయలుదేరింది. పెదకాకాని వారు మాత్రం రైలు ఎక్కలేక పోయారు. ఆ బాధ వర్ణనాతీతం.

బాబాను ప్రార్థించడం మినహాయించి, యంబిజి ఏం చేయగలడు.

బాబా అతని మొర ఆలకించాడా? అన్నట్లు సికింద్రాబాద్ నుంచి బేగంపేట రైల్వేస్టేషన్‌లో రైలు ఆగేసరికి, మాతో వచ్చిన పెదకాకాని గ్రామస్తులు తిరిగి మా భోగీలోకి నవ్వుకుంటూ వచ్చారు.





అంతా బాబా దయ అనుకుంటూ– జైబాబా అనుకున్నాం.

పూనే నగరం చేరుకున్నాక పూనే స్టేషన్‌లో శ్రీ కె.కె.రామకృష్ణన్ మాకు స్వాగతం చెప్పారు.

బహుశా, ఆ దర్శన కార్యక్రమం పూనే సెంటర్ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశారు.

1964 మే 1న బాబానే స్వయంగా పూనే సెంటర్ ప్రారంభించారు.

1965 మే 1న సెంటర్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పూనే సెంటర్‌లోనే బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పూనేలోని **‘గురుప్రసాద్’లో** అయితే విశాల ప్రాంగణం కాబట్టి, జన సందోహాన్ని తట్టుకోవడానికి అనువుగా వుండేది. విచ్చేసిన ప్రేమికులతో ఆనాడు పూనే సెంటర్ కిటకిటలాడింది. కొంత తోపులాట, గాయాలు తగలడం, కొందరిని ఆసుపత్రికి చికిత్స కోసం బాబా కారులో పంపడం కూడా జరిగింది.

ఇక్కడ కూడా నా పనేమిటంటే బాబాపై భక్తి కంటే కూడా ఫోటోలు తీసేందుకే నేను ప్రాధాన్యత ఇచ్చానని చెప్పాలి.

బాబాను దర్శించే వాళ్ళందరినీ– చాలా దగ్గర నుంచి నిలుచుని ఫోటోలు తీశాను.

ఆనాటి కార్యక్రమాలలో ప్రధానంగా మాకు సంబంధించి గుంటూరు సెంటర్ నుంచి వెళ్ళిన కొందరు ప్రేమికులకు బాబా ఎదుట పాటలు పాడే అవకాశం కల్పించారు. ప్రార్థనలు అయ్యాక, శ్రీ రమణయ్య, గుంటూరు సెంటర్ ఫోటో ఆల్బం బాబాకు ప్రెజెంట్ చేస్తారని మైకులో అనౌన్స్ చేశారు. అయితే, రమణయ్య గారు తాను కాదు, ఫోటో ఆల్బం తయారుచేసింది మంత్రవాది కాబట్టి, మంత్రవాది అందజేస్తాడని కరెక్ట్ చేయడంతో, నా పేరు అనౌన్స్ చేశారు. నేను బాబా పాదాల చెంత ఆల్బం వుంచుతూ, బాబా పాదాలకు నమస్కరించాను. నమస్కరించి తిరిగి ఫోటోలు తీసుకోవడంలో నిమగ్నమయ్యాను.

అయితే, ఆ సమయంలో బాబాను చూస్తుంటే, ఈయన సాధారణ మానవుడు మాత్రం కాదనిపించింది. కోటి సూర్యకాంతి పుంజాలతో వెలుగులు చిమ్ముతున్న మెహెర్‌బాబాను చూస్తూనే ఈయన ఏదో గొప్ప మహానుభావుడని మాత్రం నా మనస్సులో అనుకున్నాను.

నేను చాలాకాలంగా అంటే సుమారు మూడు దశాబ్దాలు – ముప్పై ఏళ్ళకు పైగా **గాయత్రీ ఉపాసన చేస్తున్నాను.** మూడు కాలాల్లో గాయత్రీ మంత్ర జపం చేయడం నా నిత్యజీవన విధానంలో ఒక భాగంగా ఉండింది. కొంత మంత్రశక్తి కూడా సంపాదించాను. ఎంతటి బిజీ కార్యక్రమాల్లో వున్నా గాయత్రీ మంత్ర జపం తర్వాతనే

ఏ కార్యక్రమాన్నైనా మొదలెట్టేవాడిని. అలాంటిది బాబాను చూడగానే ఆయన పట్ల కించిత్ ఆకర్షితుడినైనా- **"అమ్మా"-** నిన్ను వదిలి వెళుతున్నానని అనుకోబోకు' అని అసంకల్పితంగా నాలో నేను గాయత్రీ అమ్మవారిని సమాధాన పరుచుకున్నాను. తిరిగి ఫోటోలు తీయడంలో నిమగ్నమయ్యాను.

ఇంతలో గుంటూరు బాబా సెంటర్ వాళ్ళు బాబా ఎదుట పాటలు పాడే అవకాశం వచ్చింది. వాళ్ళ ఫోటో తీయాలి. వాళ్ళ ఫోటో తీయాలంటే బాబా ఎదుట వాళ్లు పాడుతున్నట్లు ఓ మాంచి యాంగిల్ కావాలి. స్టేజీపై నుంచి ఎటునుంచి చూస్తున్నా - అలాంటి అవకాశం- అంటే బాబా ఎదుట- గాయక బృందం పాటలు పాడుతున్నట్లు కెమెరాలో రావడం లేదు. ఒక అడుగు ముందుకేసి బాబా కూర్చున్న కుర్చీ వెనకాలకు వెళ్ళే ప్రయత్నం చేశాను.

అంతే, అక్కడే కూర్చున్న పాశ్చాత్య బాబా ప్రేమికుడు **'హరికెన్‌మోర్'** ఒక్క ఉదుటున, ఎక్కడికి వెళ్ళే ప్రయత్నం చేస్తున్నావ్? నీకెవరు అనుమతి ఇచ్చారు? వంటి ప్రశ్నల వర్షం ఆంగ్లంలో కురిపించాడు. ఫోటోగ్రాఫర్‌లు తమకు వీలైన యాంగిల్ కోసం తాపత్రయపడటం సహజం. అందుకోసం వారెవరైనా కానీయండి, కొన్ని నియమ నిబంధనలు ఉల్లంఘిస్తారని నానుడి.

నేనూ అదే చేశాననిపించింది. 'హరికెన్‌మోర్' ప్రశ్నలకు జవాబుగా బాబా కార్యదర్శి ఆదీజీ అనుమతితోనే అలా ఫోటోల కోసం వెళ్తున్నానని సంజ్ఞలతో చెప్పాను.

దాంతో నన్ను అలా బాబా కూర్చున్న సోఫాకు వెనక్కాలవైపుకు వెళ్ళేందుకు అనుమతించాడు. అలా వెళ్ళానో లేదో, వెనక్కాలనుండి బాబాను చూస్తున్న నాకు, నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను.

**'తల నిండా నిండుగా తెల్లని మల్లె పూలతో, ఆకు పచ్చని పట్టు చీరతో' నిండుగా అలంకరించుకున్న 'గాయత్రీ అమ్మ వారు' నాకు దర్శనమిచ్చినట్లయింది. అంతవరకూ బాబా వెనుక 'వెంట్రుకల జడ' వున్నట్లు నేను గమనించ లేదు.**

**నేను తండ్రిని- తల్లిని-'**

**I am God father, am God, the mother in one**

**అంటూ బాబా ఇచ్చిన సందేశం- నా కోసమే అవతారుడు ఇచ్చారా అనిపించింది.**

నేనే ఈ రూపంలో ఉన్న **'అమ్మ'** నన్ను నమ్మకం నాకు కల్పించినట్లయింది. నా ఒళ్ళు జలదరించింది. శరీరం పట్టు తప్పినట్లైంది. ఆ రకంగా 'గాయత్రీ' అమ్మ నన్ను కన్విన్స్ చేసిందనిపించిది. ఆ మర్నాడు మే 2వ తేదీ నుండీ బాబా దర్శన కార్యక్రమం





గురుప్రసాద్‌లో ఏర్పాటు చేశారు. తిరిగి నేను అక్కడా యథాప్రకారం ఫోటోలు తీసుకుంటున్నాను. సో॥ ఏరుచ్ నన్ను గమనించాడు.

ఒక రోజున ఏరుచ్ నాతో ఒత అనౌన్స్‌మెంట్ తెలుగు, ఇంగ్లీషులలో చేయించాడు. అదేమంటే, స్త్రీ- పురుషులకు కేటాయించిన టాయిలెట్స్‌కు వెళ్ళే దారిని చూపించే అనౌన్స్‌మెంట్ నాతో చేయించారు. యిది చూసి ఎవరా అని శ్రీ ధనపతిరావు నాయుడు ముందుకొచ్చారు.

**ఆ సహవాస్ కార్యక్రమంలో బాబాని అంత దగ్గరగా, అంత నిశితంగా చూసిన వ్యక్తి మరెవరైనా వున్నారా అంటే- బరోడా మహారాణి తర్వాత నాకే ఆ అవకాశం వచ్చిందని చెప్పుకోవాలి.**

గురుప్రసాద్‌లో బాబా ఆరు రోజుల పాటు దర్శనం ఇచ్చారు. ఒకసారి దర్శనం చేసుకున్న వారిని మరోసారి క్యూలో రావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. బాబాను దర్శించుకునే చాలామందికి నేను ఫోటోలు తీశాను. క్యూలో నిలుచుని బాబాను దర్శించుకునే చాలామందికి నేను ఫోటోలు తీశాను.

క్యూలో నిలుచుని బాబాను దర్శించుకున్న మా యంబిజికి కూడా నేను ఫోటో తీసే ప్రయత్నం చేశాను. కానీ ఒక స్నాప్‌కు, మరో స్నాప్ తీసుకునేలోగా ఫోటో కెమేరా ఫ్లాష్ ఛార్జి జరిగే సమయంలో యంబిజి బాబాను దర్శించుకుని వెనుతిరగడంతో, అతనికి ఫోటో తీయలేక పోయాను. ఆ మాటే అతనితో చెప్పి, మరో మారు క్యూలో నిలుచుంటే, ఫోటో తీయడానికి నాకు వీలౌతుందన్నాను. అందుకు, యంబిజి ఒప్పుకోలేదు. అది బాబా ఆదేశాలకు వ్యతిరేకం అని సున్నితంగా తిరస్కరించాడు. యంబిజి బాబా సందేశాలను తు.చ.తప్పక పాటిస్తాడు. **మోస్ట్ ఒబీడియంట్ టు బాబా.** బాబా తనను దర్శించుకోవడానికి ఒక్కసారి మాత్రమే అవకాశం ఇచ్చారు. మరోసారి ప్రయత్నించకూడదు. ఫోటో లేకపోయినా ఫరవాలేదన్నాడు.

బాబా ఎడల యంబిజికున్న ఆ విధేయతే నాకెంతో ఇష్టం. ఆ ఆరు రోజుల్లో నేను 224 ఫోటోలు తీశాను. చాలా ఫోటో రీళ్ళు ఖర్చయ్యాయి. ఒక్కొక్క రీలుకు ఆనాడు 12 ఫోటోలే వచ్చేవి. ఇప్పుడయితే వందల కొద్దీ ఫోటోలు వస్తున్నాయి. ఫోటోలు తీయడం ఆ రోజుల్లో చాలా ఖర్చుతో కూడుకున్నదయినా, యంబిజీనే ఆ ఖర్చంతా భరించాడు. ఆ దరిమలా, తీసిన ఆ ఫోటో ఫిల్ములన్నీ కూడా భావి తరాలవారికోసం బాబా ట్రస్టుకు ఇచ్చాను.

ఇక ఆరు రోజుల బాబా దర్శన కార్యక్రమం ముగియనుంది.

ఆఖరి రోజున మండలి వారందరినీ, బాబా మండలితో పాటు ట్రస్టులో పనిచేసే

వారిని, చిన్నా-పెద్ద అందరినీ, బాబాను దర్శించుకోమని మైకులో పదేపదే అనౌన్స్ చేశారు. ఈ కార్యక్రమంలో పనిచేసిన 'పనివాళ్ళు' కూడా బాబా పాదాలు తాకి దర్శించుకున్నారు. అందరి వంతు అయ్యింది అన్నాక కార్యక్రమం ముగించి, బాబాను లోపలికి తీసుకెళ్ళారు. బాబాను కూర్చోబెట్టి లోనికి తీసుకెళ్తున్న 'వీల్‌చైర్'ను కూడా ఫోటో తీశాను. వారం రోజుల దర్శన కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ దఫా, బాబా పాదపద్మాలు తాకడానికి కూడా అందరికీ అవకాశం ఇచ్చారని ప్రేమికులు గొప్పగా చెప్పుకున్నారు. అయితే, అప్పుడు తెలిసొచ్చింది నాకు. **'నేనెంత దురదృష్టవంతుడినోనని!!'.**

అయ్యో ...నేను ఫోటోలు తీసుకోవడంలోనే నిమగ్నమయ్యాను కానీ, ఏ రోజూ బాబా పాదస్పర్శ చేసుకోలేదన్న జ్ఞానం నాకప్పుడు కలిగింది. బాబా పాదాలు తాకుతూ దర్శించుకుంటున్న ఎందరికో నేను ఫోటోలు తీశాను. కానీ, నేను బాబా పాదాలు తాకలేకపోయానే- అవతారుని పాదస్పర్శ చేసుకునే మహద్భాగ్యం పొందలేక పోయానేనని చాలా బాధపడ్డాను. ఈ ఫోటో కెమేరా వల్ల కదా ....నాకీ దురదృష్టం కలిగిందని- కెమేరాను కోపంతో నేలపై కొట్టబోయాను. మళ్ళీ కెమేరా నా సొంతం కాదని తమాయించుకున్నాను. చంటి పిల్లవాడిలా ఏడ్చాను. యంబిజితో చెప్పితే, ఇక అవకాశం లేనట్లేనని ఖరాఖండిగా చెప్పి మిన్నకున్నాడు.



**శ్రీ మంత్రవాది "న మే భక్తః ప్రణశ్యతి" గ్రంధాన్ని ఆవిష్కరించారు.**





రమణయ్య గారితో గోడు వెళ్ళబోసుకుంటే ఆయన శ్రీ కె.కె.రామకృష్ణన్‌తో ప్రయత్నించి ఆయనతో నా విషయమంతా చెప్పాడు. ఆయన ఆ తర్వాత జాల్‌భాయ్‌తో చెబితే, ఎలాగో నా విషయం.. అలా అలా ... బాబా చెవిని పడింది.కొద్ది క్షణాల తర్వాత నన్ను బాబా పిలుస్తున్నారని కబురుపంపారు. నా ఆనందం-నాకు లభించిన ఆ దర్శనం ఏమని వర్ణించాలి? దూరం నుంచే అవతారుడిని చూస్తూ, కన్నీటితో సాష్టాంగ నమస్కారం చేస్తూ, నేలపై ఉన్నపళంగా నేలపై పడిపోయాను. చేతులు, ముఖం దెబ్బ తిన్నాయి. అయినా, అలాగే, చంటిపిల్లవాడిలా ఏడుస్తూ నేలపై ప్రాకుకుంటూ, బాబా పాదాల దగ్గరకు చేరుకున్నాను. నా కన్నీటితో ఆయన పాదాలు కడిగాను.బాబా పాదాలు గట్టిగా పట్టుకున్నాను. నాకు అక్కడ అడ్డం ఎవరూ లేరు. అదుపు అసలే లేదు. అవతారుని పాదాలు- గులాబీ రేకుల్లా- పసి పిల్లవాని పాదాల మాదిరి ఎంతో సుతిమెత్తగా ఉన్నాయి. చాలా దగ్గర్నుంచి చూశాను. బాబా కూడా నన్ను తలపై నిమిరారు. సున్నితంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలోనే సో.ఏరుచ్ బాబా చెప్పిన సందేశం నాతో చెప్పాడు. ఆ నందం పారవశ్యంలో నాకంతగా ఆ మాటలు d ĨŸw Ÿ¼ > ± $ q ‹ & ₤ ß þs TTH , **Baba give HIS love to you** అన్నట్లు బోధపడింది. ఇంతలో జాల్‌భాయ్ నన్ను బాబాకు పరిచయం చేస్తూ, ఈతను యంబిజి సోదరుడు అని చెప్పాడు. ఈసారి మళ్ళీ బాబా ఆలింగనం చేసుకుంటూ, ఈ ఆలింగనం నీ సోదరుడు యంబిజి కోసం' అని రెండోసారి ఆలింగనం ఇచ్చారు.మూడోసారి ఆలింగనం చేసుకుని, **Baba says HE is always with you** బాబా సౌంజ్ఞలతో అన్నట్లు ఏరుచ్ చెప్పాడు.

అప్పుడు నా పరిస్థితి ఎలాగుందంటే- నేను గాలిలో తేలుతున్నట్లుంది. నా ఆనందానికి అవధులుల్లేవు. నాకు కలిగిన అదృష్టం- ఆషామాషీది కాదనిపించింది. ఎవ్వరికీ దొరకని అదృష్టం నా సొంతమైందనిపించింది. 1965 మే 1 నుంచి ఆరో తేదీ దాకా, నేను పొందిన ఆ అనుభూతి- నా అదృష్టం వల్లనే కలిగిందని నా నమ్మకం.

# కేంద్ర మార్గదర్శిని

అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శిని ప్రచురణలో భాగంగా ఇప్పటికి సుమారు 75 సెంటర్లు వారు తగిన సమాచారం అందజేశారు. కాగా, ఇతర సెంటర్‌లవారు ఇంకనూ సమాచారం పంపి వుండని ఎడల త్వరలో వారి వివరాలను పంపవల్సిందిగా శ్రీ వల్లూరి నాగేశ్వర రావు కోరుతున్నారు. **మరిన్ని వివరాలకు "అవతార్ మెహెర్‌బాబా కేంద్ర మార్గదర్శిని",**వల్లూరి నాగేశ్వరరావు, డోర్ నెం- 10.0.61, మెహెర్‌నగర్, పాత గాజువాక, విశాఖపట్నం - 530026, సెల్-9948281785 సంప్రదించగలరు.

(గత సంచిక తరువాయి) స్వీయ చరిత్ర - ధారావాహికం

# మెహెర్‌బాబాతో నా జీవిత యాత్ర

## (My Life story with Meher Baba)



Keshava Narayan Nigam
(1909-1987)

*- కేశవ్ నారాయణ్ నిగం*

హమీర్‌పూర్ (ఉ.ప్ర)

1956 వ సంవత్సరం నాకు ఆర్థికంగా చాలా గడ్డు కాలమని చెప్పాలి.

నవంబరు 1955లోనే మెహెర్‌బాబా తాను 1956 ఫిబ్రవరి 15 నుండి 1957 ఫిబ్రవరి 15 దాకా ఓ సంవత్సర కాలం కఠిన ఏకాంత వాసంలో వుంటానని ప్రకటించారు. ఈ ఏకాంతవాస సమయంలో బాహ్య ప్రపంచంతో తాను ఎలాంటి సంబంధం లేకుండా వుంటాననీ చాలా స్పష్టంగా ముందుగానే ప్రకటించారు. ఈ 12 నెలల కాలంలో బాబా తనపైన ఆధారపడిన వారికి నెలవారీగా ఖర్చుల కోసం ప్రతినెలా ఇచ్చే నగదును, 12 నెలలకు కలిపి, ఒకేసారిగా, ఓ ఏడాది ముందుగానే ఇచ్చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు తన ప్రేమికులందర్నీ, వారి స్థోమత మేరకు ప్రేమ విరాళాలు ముందుగానే పంపాలని కోరారు. అలా తనకు వచ్చిన మొత్తం ప్రేమ విరాళాల నుండి తన పై ఆధారపడిన ప్రేమికులందరికీ అందజేయాలని నిర్ణయించినట్లు బాబా పేర్కొన్నారు. తన ప్రేమికులనుండి వచ్చిన విరాళాల ఆధారంగానే, ఆ దామాషాపై- తన పై ఆధారపడిన వారందరికీ నగదు పంపుతానని పేర్కొన్నారు. కాగా, మెహెర్‌బాబాకు విరాళాలుగా మొత్తం అంచనాలో సగ భాగమే వచ్చాయి. దాంతో తనపై ఆధారపడ్డ ప్రేమికులందరికీ కూడా ఆ మేరకు సగభాగం అందజేశారు. నేను కూడా మెహెర్‌బాబాపై ఆధారపడిన అదృష్టవంతులలో ఒకడిని. అప్పట్లో నాకు ప్రతినెలా రూ.250/- ఇస్తున్నారు. ఆ ఏడాది నాకు 12 నెలలకు గాను రూ.1500/- బాబా ప్రసాదంగా పంపారు. మా కుటుంబంలో మొత్తం ఐదుగురున్నాం. నేనూ, నా భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు నాపై ఆధారపడి వున్నారు - మా ఐదుగురికి నెలకు రూ.125/- తో సరిపెట్టుకోవడం సాధారణ విషయమేమీ కాదు. కానీ ఆ నగదుతో సర్దుకోవాల్సిందన్నది బాబావారి ఆదేశం. అంతేకాదు, నేను ఎక్కడా,





ఏ సంస్థలోనూ ఎలాంటి ఉద్యోగం చేయరాదన్నది బాబా వారి ఆదేశం.

బాబా నాకు ఈ ఆదేశాలను 1953లో ఇచ్చారు. ఈ ఆదేశాలతో పాటు నాకొక అపాయింట్‌మెంట్ ఆర్డర్ కూడా ఇచ్చారు. నా కుటుంబ నిర్వహణకోసం, నెలకు రూ.300/- బాబా తన ప్రసాదంగా మంజూరు చేస్తున్నట్లు బాబా ప్రకటించారు. అలాగే, ఈ క్రింది ఆదేశాలతో నన్ను బాబా హెచ్చరించారు.

You must not associate this monthly prasad of Mine with the work I have entrusted to you. This monthly Prasad is the Gift of my Love for your family and is quite independent of the work that I have entrusted to you. God will reward you for this work, as He must. But, if you associate this prasad with the Divine work that has been entrusted to you, then you will mar the significance of both the Prasad & the work

1953 ఏప్రిల్ నుండి బాబా నాకు ప్రతినెలా రూ.300/- తన ప్రసాదంగా పంపారు. ఇలా ఓ రెండు సంవత్సరాలు వచ్చింది. ఆ తర్వాత కొంతకాలం నెలకు రూ.275/- మరికొంత కాలం నెలకు రూ.250/- చొప్పున పంపించారు. ఆ తర్వాత 1963 నుండి, బాబా తన ప్రసాదంగా నెలకు పంపుతున్న నగదును పూర్తిగా నిలిపివేసి, పుకార్ పత్రిక ద్వారా హమీర్‌పూర్‌లోని నారాయణ ప్రెస్ నుండి నెలకు రూ.150/- తీసుకోమని ఆదేశించారు. నా జీవితం మొత్తంలో లాయర్‌గా పనిచేసిన కొద్దికాలం, ఆ తర్వాత గవర్నమెంటు అధికారిగా పనిచేసిన కాలాన్ని మినహాయిస్తే, నా జీవితమకాలమంతా, జేబులో ఎర్రని యాగాణి లేదన్నట్లు గడ్డు పేదరికాన్ని గడిపాను. ఇదిలావుంటే 1956 నుండి నా ఆరోగ్యం మూలన పడింది. శరీరంలో రక్తహీనత ఎక్కువయింది. ముఖం పాలిపోయినట్లయింది. దేహంలో శక్తి సన్నగిల్లింది. కనీసం ఉత్తరం రాయాలన్నా చేతిలో కలం పట్టుకోలేని పరిస్థితికి చేరుకున్నాను. నిస్సత్తువ నన్ను ఆవహించింది.

సరిగ్గా, ఈ సమయంలోనే 1957 మార్చి 15 కల్లా మెహెరాజాద్‌లో ఉండేలా బాబా నన్ను రమ్మనమని కబురు పంపారు. మెహెర్‌బాబా ఫిబ్రవరి 15, 1957న తన ఏకాంతవాసం ముగించారు. ఆ మేరకు, హమీర్‌పూర్ నుండి మార్చి 13న బయల్దేరాను. ఐతే ఈ దఫా నా ప్రయాణం ప్రారంభం నుండీ అనేక అవస్థలు అనుభవించాను. ప్రయాణం పొడుగూతా అన్నీ అవాంతరాలే!! ముందుగా స్టేషన్‌కు వెళ్ళేందుకై ఎక్కిన బస్సు ఆలస్యంగా బయల్దేరింది. దాంతో నేను ఎక్కాల్సిన రైలు కాస్తా వెళ్ళిపోయింది. అయితే, నా అదృష్టంగా ఆ రైలు వెనక్కాల వచ్చిన మరో రైల్లో ఎక్కి బయల్దేరాను. ఈ రైలు భోపాల్- ఇటార్సీ జంక్షన్‌ల సమీపంలోని బర్‌ఖేరా స్టేషన్ దగ్గర ఘోర ప్రమాదానికి గురయింది. ఇంజనుకున్న ఐదు భోగీలు పట్టాలు తప్పాయి. తప్పిన ఈ భోగీల్లో

నేనూ వున్నాను. ప్రయాణీకులంతా ప్రాణభయంతో హాహాకారాలు చేశారు. బాబా దయవల్ల ఈ ప్రమాదంలో ప్రయాణీకులెవ్వరికీ  ఏమీ కాలేదు. రైలు మొత్తంలో ఒకరిద్దరికి మాత్రం చిన్నిపాటి గాయాలయ్యాయి. బాబాకు కృతజ్ఞతలు చెప్పుకున్నాను. మా భోగీలోని చాలా మంది- ఎవరో ఒక మహానుభావుడు, దైవీ ప్రేమికుని దయవల్ల - గండం గడిచిందని ముక్త కంఠంతో పైకి గట్టిగా అన్నారు. నాలో నేను అనుకున్నాను కదా - ఇదంతా బాబా దయ. ఆయన సేవకుని రక్షించేందుకు, అవతారుడు ఎంతో శ్రమించాడని అనుకున్నాను. ఆ ప్రమాద సమయంలో రైలు భోగీ చేసే ప్రతి ప్రమాద ఘంటిక సమయంలో నేను బిగ్గరగా అవతారుడిని స్మరించాను. ఆ అవతారుడే మమ్ములందర్నీ కాపాడాడని నా నమ్మకం. ఆ తర్వాత కొన్ని గంటలు తర్వాత ఇటార్సీ నుండి రిలీఫ్ వ్యాను వచ్చింది.

అందులో ఎలాగైతేనేమి మార్చి 15 కల్లా మన్మాడ్‌కు చేరుకున్నాను. అక్కడ్నుంచి సా॥ 4 గంటలకు అహ్మద్‌నగర్ ఆదీ.కె.ఇరానీ ఆఫీసుకు చేరుకున్నాను. ఆదీ నన్ను చూడగానే ఎంతో సంతోషించాడు. ఆయన నా కోసం ఎంతో ఆతృతగా ఎదురుచుస్తున్నాడు.

నేను అహ్మద్‌నగర్‌కు ఉదయాన్నే రావాల్సినవాడిని. బాగా ఆలస్యం కావడంతో ఆదీజీ కంగారు పడుతున్నామని అన్నారు. బాబా కూడా నా గురించి పలుమార్లు నేను వచ్చానా? అంటూ వాకబు చేశారని చెప్పారు. నా రైలు ప్రయాణం ప్రమాదం గురించి ఆదీతో చెప్పాను.

ఆ దరిమలా అక్కడ్నుంచి నేరుగా మెహెరాజాద్‌కు బాబా సమక్షంలోకి వెళ్ళేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. మెహెర్‌బాబా నన్ను చూస్తేనే నా గురించి, అనేక ప్రశ్నలు వేశారు. నా ప్రయాణం వివరాలు గురించి అడిగారు. రైలు ప్రమాదం గురించి చెప్పాను. అలా వింటూనే  బాబా ఆ ఘోర ప్రమాదంలో ఎవరికైనా గాయాలయ్యాయా? అని గుచ్చి గుచ్చి అడిగారు.

ఒకరిద్దరికి మాత్రం కొద్దిపాటి గాయాలయాయని, మరెవ్వరికీ ఏమీ కాలేదని, వివరించాను.

ఈ రైలు ప్రమాదం గురించి గుచ్చి గుచ్చి అడిగిన తీరు గురించి, ఆయన ప్రమేయం వల్లనే మేమందరం రక్షింపబడ్డామని, ఆయన సేవకుని, రక్షించేందుకు అవతారుడు ఎంతో శ్రద్ధ తీసుకున్నారని అనిపించింది.  ఆ తర్వాత పాలిపోయిన,  అనారోగ్యంగా కనిపిస్తున్న నన్ను చూసి జాలితో, దయతో, ప్రేమగా- ఓ మందు గోలీ - మధ్యాహ్నం- రాత్రి భోజన సమయంలో వేసుకోమని సూచించారు. డా॥ గోహెర్‌తో నాకు తగిన వైద్యం చేయమని ఆదేశించారు. ఆ దరిమలా, సుమారు 10 రోజులు నేను బాబా





సమక్షంలో వున్నాను. ఈ పది రోజుల్లో నా ఆరోగ్యం కుదటపడింది. నా ముఖం ఎర్రబడింది. నాలో ఎప్పటి హుషారు, చురుకుదనం వచ్చాయి. ఆ మాదిరిగా బాబా నా ఎడల ఎంతో ప్రేమగా నా ఆరోగ్యాన్ని స్వయంగా పర్యవేక్షించారు. ఆ పదిరోజుల సమావేశంలో మెహెర్‌బాబా ఇచ్చిన రెండు ప్రధాన బహిరంగ దర్శన కార్యక్రమాలలో బాబా మండలి వారితో కలిసి పాల్గొన్నాను. మార్చి 18న బాబా సాకోరి ఉపాసనీ ఆశ్రమంలో ఆ తర్వాత కొద్దిరోజులకు పూనే లోని సెయింట్ మీరా హైస్కూలులో బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ దర్శన కార్యక్రమంలో బాబా మండలివారితో కల్సి నేనూ పాల్గొన్నాను. ఈ పది రోజుల బాబాతో గడిపిన  సమావేశంలో నాకు ఒక మధురమైన బహుమతి బాబా నుండి లభించినట్లైంది.  అదేమంటే, నాకు తెలియకుండానే **బాబా- బాబా- బాబా** అని నా హృదయంలో తలుచుకుని, అమితానందం పొందేలా ఓ అపూర్వ గిఫ్ట్ నాకు లభించింది.

అనంతరం రెట్టింపైన ఉత్సాహంతో, ఆరోగ్యంతో నా స్వగ్రామం చేరి బాబా కార్యక్రమాలలో పాల్గొన్నాను. 1958 ఫిబ్రవరి లో బాబా తన భక్తులందరికీ ప్రత్యేక సహవాస్ మెహెరాబాద్‌లో ఇస్తానని ప్రకటించారు. ఈ అవతార కాలంలో ఇది కడపటిదని బాబా భక్తులు  అధిక సంఖ్యలో పాల్గొనాలని బాబా పిలుపు ఇచ్చారు. ఈ సహవాస్‌కు తప్పక హాజరుకావాలనీ తన ప్రేమికులందరికీ బాబా ఆదేశించారు.

**1958 సహవాస్**

మెహెరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ సహవాస్ కార్యక్రమానికి హమీర్‌పూర్ నుండి చాలా మంది ప్రేమికుల్ని నేను తీసుకెళ్ళాను.  ఇలాంటి సహవాస్ తిరిగి మరెన్నడూ ఏర్పాటు చేయడం కుదరదని  బాబా ప్రకటించారు. ఈ ప్రత్యేక సహవాస్‌లో అనేక ఆధ్యాత్మిక విషయాలు అందజేయనున్నానని కాబట్టి వ్యక్తిగత కారణాలరీత్యానో, ఆరోగ్యకారణాల దృష్ట్యా హాజరు కాలేమని చెప్పకుండా, తప్పక విచ్చేయాలని తన ప్రేమికులందరినీ బాబా కోరారు. నేను- నాతో పాటు హమీర్‌పూర్ వాసులు చాలా మంది బాబావారి ఆదేశాల ప్రకారం హాజరయ్యాం. నా ఆధ్యాత్మిక ఉన్నతికి ఈ సహవాస్ ఎంతో ఉపయోగపడిందని నాకనిపించింది. ఈ సహవాస్ నా జీవితంలో ఒక క్రొత్త మలుపు త్రిప్పిందని నా   భావన.  అత్యంత శక్తివంతమైన ఆధ్యాత్మిక శక్తిని ఈ సహవాస్‌లో బాబా విడుదల చేసారా ? అని నాకనిపిస్తుంది. ఈ సహవాస్ అయినాక నాతో పాటు అందరితో హమీర్‌పూర్ వెళ్లి పోయాను. ఆ దరిమలా జూలై 10 నాటికి మెహెరాబాద్ రమ్మనమని కొంతమంది ప్రేమికులకు బాబా వర్తమానం పంపారు. ఈ సమావేశం చాలా ముఖ్యమైందని బాబా పేర్కొన్నారు. ఈ సమావేశంలోనే బాబా # ] çÔ Ô ã¿ ÿ T@ UNIVERSAL MESSAGE,  అలాగే GOD ALONE IS అనే

సందేశాలను విడుదల చేశారు. నేను మా జిల్లా నుండి కొంతమంది ప్రేమికులతో ఈ సమావేశానికి హాజరయ్యాను. మెహెర్‌బాబాను ఎలా ప్రేమించాలో బాబా చెబుతూ, తనను అధికముగా ఇంకనూ అధికంగా ప్రేమించేలాగా ఏడాది పాటు అర్ధరాత్రి జూలై 14 నుండి ప్రారంభించి, మొదటిరోజున 14 సార్లు, రెండవ రోజున 28 సార్లు, మూడవ రోజున 14 సార్లు, నాల్గువ రోజున 28 సార్లు బిగ్గరగా బాబా నామజపం చేయాలని కోరారు. ఆ తర్వాత ఓ రోజున నేను బాబాతో ఉన్నప్పుడు నాతో మాట్లాడుతూ ఈ నియమం నీకు వర్తించదులే అన్నారు. You need not do it అన్నారు.

అనంతరం నేను హమీర్‌పూర్‌కు వెళ్ళి పోయాను. బాబావారిచ్చిన విశ్వసందేశం, GOD ALONE IS సందేశాలను లక్షలాది ప్రతులు ప్రింట్ చేయించి, హమీర్‌పూర్ జిల్లాలోని మారుమూల కుగ్రామాలకు సయితం చేరేలా కృషి చేశాను. ఈ సందేశాలు ప్రింటింగ్ కోసం నాకా బాబా ప్రేమికులు ఎందరో ఆర్థికంగా సహాయం చేశారు. వారందరి సహకారంతో, ఈ పత్రాలు జిల్లాలోని గ్రామాలకు చేరేలా, పండుగలు, జాతర్లు, సమయంలో గుమ్మి గూడిన జనవాహినికి అందేలా కృషి చేశాను. 1958 అక్టోబరు నెలలో నాతో పాటు మరో ఆరు మందిమి ఈ సందేశాల ప్రతులు చేతబట్టి హిమాలయాల పర్వత శ్రేణుల్లోని జమ్ము- కాశ్మీర్‌కు వెళ్ళాం. అక్కడకు విచ్చేసే ఎందరో పాశ్చాత్య పర్యాటకులకు ఈ ప్రతులు అందజేశాము. కాశ్మీర్ రాష్ట్ర అధిపతి ప్యాలెస్‌కు వెళ్ళి, అక్కడవున్న గౌ॥ యువరాజ్ కరణ్ సింగ్‌కు బాబావారి సందేశాలు అందజేశాము. ఆయన మా దగ్గర బాబా సందేశాలు అందుకుని చాలా సంతోషించారు. ఆయన మాకు ఉచిత రీతిన అతిథి సత్కార్యాలు కూడా చేశారు. కాశ్మీర్‌లో నాలుగు రోజులుండి తిరిగి హమీర్‌పూర్‌కు చేరుకున్నాం.

ఇలా అనుక్షణం బాబా ధ్యాసలోనే గడపటం నాకు అలవాటయింది. నిత్యం నామ స్మరణలో బాబా కార్యక్రమాలు చేపట్టడంతో సంపూర్ణంగా అవతారునికి అంకితమయ్యాను. మెహెర్‌బాబా నాకు అత్యంత సమీపంగా వున్నాడనే నా అనుభూతి. బాబా చెప్పారు కదా...నేను మీ శ్వాసకన్నా మీకు దగ్గరగా వుంటానని... నేను ప్రతిక్షణం ఆ అనుభూతిని ఆస్వాదించాను. అవతార్ మెహెర్‌బాబా ఈ యుగావతారుడు. ప్రేమావతారుడు. భగవంతుడు. అనుక్షణం అయన నామ స్మరణలో గడుపుదాం.

**మెహెర్‌బాబా హమీర్‌పూర్‌ను తన హృదయంగాను, ఆంధ్రాను తన శిరస్సుగాను అభివర్ణించారు. ఫిబ్రవరి 2011 సంచిక 16 పేజీలోని అఖరి పేరాలో పొరబాటు పడింది. క్షమించగలరు.** ***– ఎడిటర్.***

**❊ ఇంతటితో ఈ శీర్షిక ముగిసింది. మీ స్పందన తెలుపగలరు. ❊**





# బాబా సెంటర్లు నిర్వహణకై 10 సూత్రాలు

**బాబా సెంటర్లు ఎలా నిర్వహించాలో మెహెర్‌బాబా స్వయంగా ఇచ్చిన సూచనలు దయచేసి పరిశీలించగలరు. మనందరం (మీ) ఏ స్థానంలో వున్నామో కూడా పరిశీలించుకోవల్సింది.** ***– ఎడిటర్***

1. ప్రతి పట్టణంలో ఉండే బాబా కేంద్రాన్ని అవతార్ మెహెర్‌బాబా సెంటర్ అని పిలవాలి.
2. అన్ని జాతి, మత, కులాలవారు బాబా సెంటంలో నిర్వహించే కార్యక్రమాలకు ఆహ్వానితులే..
3. ఈ సెంటర్లలో మెహెర్‌బాబాకు సంబంధించిన సాహిత్యాన్ని అందరికీ అందుబాటులో వుంచాలి. ఆధ్యాత్మికంగా ఆసక్తి గలవారు ఈ గ్రంధాలపై చర్చలు జరపడం ముదావహం.
4. బాబా సెంటర్లలో జరిపే ఉపన్యాసాలు, ప్రవచనాలు, ప్రసంగాలూ ఆధ్యాత్మిక పరమైనవై ఉండాలి. సెంటరు పవిత్రతతో సంబంధించి ఉండాలి. ప్రతి కార్యక్రమం హారతితో కాని లేదా బాబాను ఉద్దేశించిన పాటతో కానీ ముగించాలి. ఈ పాటలు అక్కడి ప్రాంతీయ భాషలై ఉండాలి.
5. ప్రతి కేంద్రంలోనూ ఫ్రేం కట్టించిన ఒక పెద్ద బాబా చిత్రపటం ఉండాలి.
6. ఏ కార్యక్రమానికీ అధ్యక్షుడు వేరే ఎవరో కాక బాబా చిత్రపటాన్నే అధ్యక్షుడుగా భావించాలి.
7. కేంద్ర కార్యదర్శి ప్రతి నెలావారి కేంద్ర కార్యకలాపాల నివేదికలను బాబా మాసపత్రికలైన గ్లో, మెహెర్ పుకార్, మెహెర్‌బాబా, అవతార్ మెహెర్, మొదలగు సంచికలకు పంపించాలి.
8. **ప్రతి కేంద్రానికీ అనుబంధంగా పేద, బడుగు, బలహీనులకు సేవలందించేందుకు, వారికి తగిన సహాయం చేసేందుకు వీలుగా ఒక సేవా సంస్థ ఉండాలి. ఈ సంస్థ కు ఎలాంటి రాజకీయ దృక్పథం ఉండకూడదు.**
9. ప్రతి కేంద్రంలోనూ శాశ్వత సభ్యుల నుంచి విరాళం సేకరించి కేంద్ర ఖర్చులకు ఖర్చు చేస్తూ ప్రతి ఆరు నెలలకూ ఖర్చు లెఖ్ఖలను సరిచేస్తూ ఉండాలి. ఈ మొత్తంలో నుండి మెహెర్‌బాబాకు సంబందించిన పత్రికలకు వార్షిక లేదా జీవిత సభ్యత్వం కట్టవచ్చు.
10 ప్రతి పట్టణంలోని బాబా కేంద్రం బాబా సందేశాలను వివరిస్తూ దేశ విదేశాలలో ఉన్న అన్ని కేంద్రాలన్నింటికీ సహకరించేలా వ్యవహరించాలి.

ఎట్టి పరిస్థితిలోనూ సెంటరు కార్యక్రమాలలో, సమావేశాలలో సాంప్రదాయ ఆచారాలకు, కర్మకాండలకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వరాదు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - *తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ*

*(గత సంచిక తరువాయి)*

స్త్రీ మండలి ఇంటికి బాబా ఎప్పుడు వెళ్ళినా, ఆయన వెంట నీడలా ప్రేమాశ్రమం పిల్లలు వెళ్ళేవారు.

మీరు మా ఆశ్రమానికి రావాల్సిందే అని పట్టు బట్టేవారు.

ఎంత చెప్పినా కదిలేవారు కాదు. పాపం స్త్రీ మండలికి టోకాలో బాబా దర్శనం దొరకటమే కష్టంగా వుంది. వాళ్ళ ఇంటికి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ. బాబాతో గడిపే అవకాశం మాకూ అక్కర్లేదు అనుకొనేవారు. అదే మాట బాబావారితో అన్నారొకరోజున.

ఆ వేళ బహుశా మనసులో మాట చెప్పేవారు కాదేమో. కానీ ఏమయిందీ అంటే, బాబా వచ్చిన కాసేపటికే ఆశ్రమం పిల్లలు ప్రత్యక్షమయి, బాబా.. మాతో రండి అని మారాం చేసేరు.

బాబావారు ఎవరినీ నొప్పించలేదు. ఎప్పటిలా చిరునవ్వుతో ఎదురు ప్రశ్న వేశారు. నన్ను ఏమి చేయమంటారు అని అడిగారు. 'నేను ఎక్కడ వుండాలి. ఇక్కడా ?(స్త్రీ మండలి) అక్కడా ? (ప్రేమాశ్రమం పిల్లల దగ్గరా). ఇక్కడ వుంటే పిల్లలు బాధపడతారు. నేను వాళ్ళ దగ్గరికి వెడితే మీ మనస్సు నొచ్చుకొంటుంది. ఇలా అయితే ఏలాగ. నేను ఎక్కడకు వెళ్ళాలో మీరుభయులు తేల్చుకోండి. ఇదిగో మీ మధ్యన నిలబడతాను. నన్ను ఎవరు గుంజుకొంటారో వాళ్ళ వైపుకి వెడతాను.

వూ! కానివ్వండి. లాగండి.. చెరో వైపు నుంచీ, అని బాబా అన్నారు. స్త్రీ మండలి వారు వో చేయిపట్టు కొంటే పిల్లలు ఇంకో చేయి పట్టుకొన్నారు. చిద్విలాసమూర్తికి ఇదో వినోదమనుకొంటా. ఇద్దర్నీ హుషారు చేశారు. గట్టిగా లాగండి. మీ బలమంతా చూపించండి. ఎవరు బలవంతులో, ఎవరి ప్రేమ ఎక్కువో చూద్దాం. కానివ్వండి అని జగన్నాటక సూత్రధారి రెచ్చగొడుతుంటే, ఇంక ఎదురేముంది. పోటీ మొదలయింది.

బాబాని ఇటువైపుకి స్త్రీ మండలి లాగితే, మరో వైపుకి అంతే బలంగా ప్రేమాశ్రమం





పిల్లలు లాగుతున్నారు. ఈ పందెం చాలాసేపు నడిచింది. చివరకి స్త్రీ మండలి నెగ్గింది. ఎంతయినా వాళ్ళు పెద్దవాళ్ళు. వాళ్ళముందు పిల్లల శక్తి ఎంత? అన్నమాట ప్రకారం, బాబావారు ఆవేళ్టి నుంచి స్త్రీ మండలితో కాస్తంత ఎక్కువ సేపు గడిపారు.బాబా వారి స్నానం, భోజనం స్త్రీ మండలి క్వార్టర్లల్లోనే. చిన్న నిక్కరుతో స్నానం చేసేవారు. మెహెరా చెల్లెలు, ఫ్రీనీ, బాబా తల రుద్దేది. ఖుర్షేద్ వీపు తోమేది. మెహెరా బాబావారి పాదాలపై నీళ్ళు పోసి కడిగేది. అందరూ కలిసి, గోరు వెచ్చటి నీళ్ళతో బాబాకు స్నానం చేయించేవారు. స్త్రీ మండలి పని మనిషి పేరు సాకు. బాబా స్నానానికి కావాల్సినన్ని నీళ్ళు బక్కెట్లతో తెచ్చేది. బాబావారి వొంటిపై నీళ్ళు పోసే అదృష్టం ఆమెకే కలిగేది. ఎంతో ప్రేమతో, భక్తి శ్రద్ధలతో బాబావారిపై నీళ్ళు పోసి తృప్తి పడేది. సాకు చదువుకో లేదు. అయితేనేం, ప్రభువు ముందు చదువు ఎందుకు? ఆ పల్లెటూరి స్త్రీతో బాబావారు ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు మాట్లాడేవారు. 'సాకు అంటే బాబావారికి ఎంతో అభిమానం', అనుకొనేవారు స్త్రీ మండలి.

మెహెరాపట్ల మాత్రం బాబా వారి ప్రేమ విలక్షణమైనది. ద్వాపర యుగంలో రాధ పట్ల కృష్ణ భగవానుని ప్రేమ వంటిది ఇది. ఈ మాటే బాబా ఒకసారి మెహెరాతో చెప్పారు. 'అందరికంటే, అధికమైన ప్రేమ నీ పట్ల, అన్నారు.

ఒక రోజున స్త్రీ, మండలికి బాబా వో కథ చెప్పారు. ఆధ్యాత్మిక విషయాలు చెప్తున్నారావేళ. ఇంతకీ ఆ కథ ఏమిటి? అనగనగా వొక యోగి వుండేవాడు. అపారమైన శక్తి సంపన్నుడు. తన ప్రేగులు బయటకి తీసి, శుభ్రంగా కడిగేవాడు.

ఒక రోజున ఎప్పటిలా ప్రేగులు బయటకి తీసి కడిగాడు. తడిగావున్నాయని ఎండలో బెట్టాడు. ఇది కుక్క చూసింది. ప్రేగులు నోటకరుచుకొని పారి పోయింది. యోగికి కోపం వచ్చింది. ఆ మహానుభావుడు కుక్క వెనకాల పడ్డాడు. నేను ఏదో కల్పించి చెప్తున్నానుకొంటున్నారోమో, యోగులకి ఇటువంటి శక్తులు లెక్కలోకి రావు.

నేను మీకా శక్తిని ప్రసాదించను. ఎందుకంటే, మీరు కూడా ఆ యోగిలా కుక్కల వెనుక పరుగేడ్తారు కాబట్టి".

మండలి వారికి బాబా ఎప్పుడూ వొకమాట చెప్పేవారు. నన్ను సేవించాలీ అంటే, అందరికీ సాధ్యంకాదు. వినమ్రత మీలో మూర్తీభవించాలి. అప్పుడే నన్ను సేవించి తరించగలుగుతురానేవారు. అలానే మరో మాట శెలవిచ్చేవారు. మీకు ఏ పని అప్పగించినా చిరునవ్వుతో చేయాలి. అదిపెద్ద పనయినా, చిన్న పనయినా సరే వెనుకాడకుండా చేయాలి. అనేవారు. చిన్న పని అంటే, చీపురు కట్ట చేతబట్టి వీధి, వాకిలి వూడ్వటం. ఇలా చెప్పటానికి కారణం లేకపోలేదు. టోకా ఆశ్రమంలో వూడ్చేపనివాళ్ళు లేరు. ఈ పని బాబా వారి మేనమామ మాసాజీకి దక్కింది. స్త్రీ మండలి పాయఖానాలు శుభ్రం చేయటం ఆయన వంతయింది. మురికి నీళ్ళు తొట్టిని రోజుకి నాలుగు అయిదుసార్లయినా శుభ్రం చేయాల్సి వచ్చేది మాసాజీకి. స్నానాలు చేశాక ఆ మురికి నీళ్ళు తొట్టిలోకి చేరేవి. ఆ నీళ్ళు ఖాళీ చేయకపోతే ఎలాగ? ఆ నీళ్ళనే చెట్ల పాదుల్లో పోసేవారు.

మెహెరాబాద్‌లో మాదిరిగా, ఇక్కడ టోకాలో కూడా కార్యభారాన్ని ముగ్గురికి అప్పగించారు. బాలుర మెహెరాశ్రమం నిర్వహణ బువా సాహెబ్ వంతు అయితే, ప్రేమాశ్రమం బాలుర బాగోగులు చూసేపని రావ్ సాహెబ్‌ది. మండలి అవసరాలు చూసే బాధ్యత రుస్తుంపై పడింది. పురుష మండలికి, పాపం, సరైన వంటా వార్పు సదుపాయం లేదు. వాళ్ళకి పెట్టే భోజనానికి రంగూ రుచీ లేవు. చపాతీలు నిన్ననో మొన్ననో చేసినట్లుండేవి. ఇదే మహద్భాగ్యంగా స్వీకరించి తృప్తి పడేవారు. భోజన విషయానికి వస్తే పురుష మండలి శాఖలో అంటరాని విభాగం అని పెండూ చమత్కరించాడు. ఎందుకంటే మెహెరాశ్రమం పిల్లలకి మాత్రం తిండికి ఏలోటూ లేదు. బువాసాహెబ్ సంరక్షణలో వాళ్ళకి చక్కటి భోజనం కడుపునిండా పెడుతున్నారు. రోజూ పాలు ఇస్తున్నారు. ఎదిగే పిల్లలకి పాలు అవసరమంటూ.

రుస్తుం భార్య పేరు ఫ్రీనీ. వీరికి ఇద్దరు కొడుకులు. ఒక కూతురు అందరూ టోకాలో వుంటున్నారు. పెద్ద కొడుక్కి నాల్గేళ్ళు. పేరు– మెహెలు, చిన్నాడికి మూడేళ్ళు. వాడి పేరు ఫాలు. వాడి తరువాతది మెహెరు. ఏడాది పిల్ల. (పెరిగి పెద్దయ్యాక స్త్రీ మండలిలో చేరింది).

ఛగన్ కుటుంబం కూడా ఇక్కడే వుంటున్నది. ఛగన్ భార్య పేరు శాంతి. పేరుకి తగ్గ శాంతమూర్తి. స్త్రీ మండలికి చేదోడు వాదోడుగా వుండేది. చపాతీలు వొత్తి పెట్టేది.

రాత్రిళ్ళు బాబా దగ్గర వాచ్‌మన్‌గా వుండేవాడు ఛగన్. జూన్ 22 తేదీన బాబావారు ఏకాంతవాసం మొదలు పెట్టారు. టేబుల్ క్యాబిన్‌లోకి మారారు. ఒంటి పూట భోజనం చేస్తున్నారు. ఏకాంతవాసం, ఉపవాసం ఎప్పుడు చేయాలనుకొన్నా మండలికి ముందుగానే చెప్పేవారు. ఈసారి అలా చేయలేదు. మరి ఇలా ఎందుకు చేశారన్న మీమాంసలో





పడ్డారు. స్త్రీ మండలి బహుశా మా వల్ల ఏదైనా తప్పు జరిగిందేమో? బాబావారికి కోపం వచ్చి, మాట వరసకైనా చెప్పకుండా ఏకాంతవాసంలోకి వెళ్ళారని మధన పడ్డారు. తప్పుకి ప్రాయశ్చితం తప్పదనుకొన్నారు. బాబావారు ఏకాంతంలో వున్నారు. కాబట్టి, మనమందరం మౌనం పాటించాలని నిర్ణయించారు. మెహెరా మాత్రం నేను మీతో పాటు మౌనం పాటించనని చెప్పింది. సరే, స్త్రీ మండలి నిర్ణయాన్ని గుల్మాయి బాబా చెవిని వేసింది. రోజూ ఆ తల్లి బాబాని కలుస్తోంది. భోజనం పట్టుకువెడుతోంది. ఆమెతో బాబా స్త్రీ మండలికి తమ సందేశం పంపారు. ఆధ్యాత్మిక కార్యక్రమం కోసం నేను వొంటరిగా వుండాలి. అందుకనే ఏకాంతవాసం చేస్తున్నాను తప్ప మీరేదో నొప్పించారనీ కాదు. వీరంటే అభిమానం తగ్గీ కాదు. కాబట్టి లేనిపోని ఆలోచనలు కట్టిపెట్టండి, అని బాబా కబురు పంపారు. బాబావారి ఆదేశాన్ని స్త్రీ మండలి తు.చ.తప్పక పాటించారు. మౌనం పట్టలేదు.

బాబా వారు ఫలానా టైమ్‌లో భోజనం చేస్తారని లేదు. ఆయన ఎప్పుడు కావాలని కబురు పెడితే, అప్పుడు పంపాల్సిందే. ఇందుకని నాజా ఏం చేసేదంటే, వంటపూర్తి అయ్యాక బాబా వారి కంటూ కొంత విడిగా పెట్టి, మిగిలిన శాఖ పాకాలని స్త్రీ మండలికి వడ్డించేది. ఒక్కోరోజు బాబా వారి పిలుపు వచ్చేది కాదు. ఎంత ప్రొద్దు పోయినా బాబా వారు అడగనప్పుడు, ఆయనకంటూ ఇంత రాత్రి అయ్యాక కూడా భోజనం అట్టే పెట్టటం దేనికి? అది కూడా మాకు పెట్టవచ్చు కదా? అన్నారు స్త్రీ మండలివారు కొందరు. నాజా తపపటాయించింది. ఏమో బాబు! బాబా ఎప్పుడు అడుగుతారో ఏమో? మీకు వడ్డించిన సమయానికే బాబా పిలుపు వస్తే ఏం చేయాలి, అంటూ నాజా వాళ్ళమాట చాలా రోజులు పట్టించుకోలేదు. ఐతే వో రోజున ఏమయిందీ, ఆ రోజున బాబా నుంచి పిలుపు రాలేదు. చీకటి పడింది. గడియారం తొమ్మిది కొట్టింది. ఐనా బాబా పిలుపు రాలేదు. ఇహ ఈవాల్టికి బాబా భోజనం అడగరనుకుకొని, బాబాకి అంటూ వుంచిన 'ఆహారాన్ని' స్త్రీ మండలికి పెట్టింది. అందరూ దాన్ని బాబా ప్రసాదంగా స్వీకరించారు. నిద్రలోకి జారుకొన్నారు. అర్ధరాత్రి నాజాకి కబురు వచ్చింది. బాబా భోజనం పంపమంటున్నారన్నారు. హతాశురాలైంది. ఇప్పుడు ఎక్కడినుంచి తీసుకురాను, వున్నదాంతా మండలికి సర్ది పెట్టేశాను కదా అని నాజా దిగాలు పడింది. అయ్యో బాబా నిన్ను ఈవాళ పస్తు పెడ్తున్నానేనని కొట్టుకుపోయింది. ఇంతలోకి కొత్త సందేశం వచ్చింది. వ్యంగ్యం, హాస్యం కోపం సమపాళ్ళలో వున్న కబురు అది. **'నా అన్నం తినేసి నన్ను ఆకలితో ముంచెత్తినవాళ్ళకి కడుపు నెప్పిపుడుతుంది'** అన్న బాబా వాక్కులు కనువిప్పు కల్గించాయి. మళ్ళీ ఇలాంటితప్పు చేయనని నాజా చెంపలు వేసుకొంది. మిగిలిన స్త్రీ మండలి సంగతి వేరే చెప్పాలా. ఇటువంటి పొరపాటు మళ్ళీ చేయమన్నారు.

**(సశేషం)**

## తక్షణావసరం

# అవతారుడు బస చేసిన సర్వవరం బంగళా

మెహెర్‌బాబా 1954 మార్చి 2,3 తేదీలలో కాకినాడ సందర్శించారు.

బాబా రాజమండ్రి నుండి కాకినాడకు 1954 మార్చి 2వ తేది సాయంత్రం 5.30 నిముషాల ప్రాంతంలో వచ్చారు. ఆ రోజు మహా శివరాత్రి పర్వదినం.



**సర్వవరం బంగళా**

కాగా, ఈ ఏడాది కూడా మార్చి రెండవ తేది మహా శివరాత్రి కావడం విశేషం. కాగా, ఈ సందర్భంగా ఇక్కడ బాబా సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు.

ఆనాడు మెహెర్‌బాబాకు బస కాకినాడ పట్టణ నగర పొలిమేరలలో వున్న సర్వవరం జంక్షన్ వద్ద గల ఓ తోటలో వున్న బంగళాలో ఏర్పాటుచేశారు.

ఆ బంగళా బాబా ప్రేమికులు శ్రీ వై.వి.నరసింహారావు గారికి చెందినది.

ఇక్కడకు దగ్గరలోనే గల శ్రీ ముత్యా మాణిక్యం గారి బంగళాలో బాబా మండలి వారికి బస ఏర్పాటు చేశారు.

మార్చి 3వ తేదీన కాకినాడలో బాబా ప్రజా దర్శనం ఇచ్చారు. ఆనాడు సుమారు 12 వేల మంది ప్రజానీకం బాబాను దర్శించుకున్నారు.

స్థానికంగా గల కాస్మోపాలిటన్ క్లబ్ దగ్గర బాబా కొద్దిసేపు ఆగారు. స్థానికులకు దర్శన భాగ్యం కల్పించారు. బాబా కాకినాడ పర్యటనలో భాగంగా ఆధ్యాత్మిక ప్రవచనం చదివించారు.





ముందుగా రాసి వుంచిన ఈ ప్రవచనాన్ని మండలి సభ్యులు రంజూ అబ్దుల్లా అందరి ఎదుట చదివి వినిపించారు.

ఆనాడు బాబాని దర్శించుకున్నవారిలో శ్రీయుతులు మొసలికంటి తిరుమలరావు, యల్లాపంతుల జగన్నాథం, బులుసు సాంబమూర్తి, ఆనాటి జిల్లా కలెక్టరు హెచ్. యస్. సాంబమూర్తి తదితరులు వున్నారు. ఆ సమయంలో కలెక్టరు గారి అబ్బాయి ముచ్చటపడి, బాబా వారి చేవ్రాలు ఆటోగ్రాఫ్ కోరాడు.

ఐతే, బాబా తాను కఠిన మౌనం అలవరుచుకున్నానని, మాట్లాడ్డం, అలాగే రాయడం కూడా చాలా కాలంగా తాను మానివేశానని ఆ కుర్రవానితో అంటూ, అతడిని నిరుత్సాహపరచకుండా ఆతను తీసుకొచ్చిన పుస్తకంపై బాతు బొమ్మ గీచి అవతారుడు ఆ బాలుడిని తృప్తి పరిచారు.

ప్రేమ ద్వారా మాత్రమే మానవుడు భగవంతుడిని చేరతాడని బాబా ప్రకటించారు.

బాబా కాకినాడ పట్టణంలో ఎంపిక చేసిన ఓ 17 మంది ప్రేమికుల ఇళ్ళను సందర్శించారు. వారితో ప్రత్యేక సహవాస్ నిర్వహించారు.



**బంగళాలో గదిలోని పరిస్థితి**

వారిలో ముఖ్యంగా శ్రీయుతులు వై.వి. నరసింహారావు, వి.వి.నారాయణరావు, ఏడిద సత్తిరాజు, బోనాల వెంకటేశ్వర్లు, బొబ్బిలి పోతురాజు, లక్కరాజు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

బాబా ప్రేమికులు కే.డి.ఆర్.ఎం. లు గురించి పాఠకులకు తెలిసేవుంటుంది.

కాకినాడకు వచ్చేముందరనే, ఈ కే.డి.ఆర్.ఎం. వ్యవస్థని రాజమండ్రిలో బాబా రద్దు చేశారు.

ప్రస్తుతాంశంలో సర్వవరం గ్రామంలో మెహెర్‌బాబా బస

చేసి పునీతం చేసిన ఈ తోట బంగళాలో ప్రతి ఏడాది మార్చి రెండు మూడు తేదీలలో ఆ మధుర క్షణాలు గుర్తుచేసుకునేలా బాబా సత్సంగ్ కార్యక్రమాన్ని స్థానిక బాబా ప్రేమికులు నిర్వహిస్తున్నారు.

**అంతటితో సరిపోదు. అవతారుడు రెండు రోజుల పాటు బస చేసిన ఈ పవిత్ర పరిసర ప్రాంతాన్ని, ఆ పురాతన బంగళా ప్రాంగణాన్ని రాబోయే యువతరం కోసం భద్రపరచాల్సిన అవసరం ఎంతో వుందని మా వ్యక్తిగత అభిప్రాయం.**

**ప్రస్తుతం ఈ బంగళా చాలా దయనీయ దుస్థితిలో వుంది. ఇక్కడి పరిస్థితులు పరిశీలించి, బాబా ప్రేమికులు తగిన చర్యలు తీసుకోగల్గితే బాగుంటుంది. అవతారుడు బస చేసిన సర్పవరం బంగళాకు ఇటీవల తీసిన ఫోటోలను పరిశీలించగలరు.**

**తూర్పు గోదావరి జిల్లాలోని బాబా ప్రేమికులు ఈ విషయమై తగిన విధంగా స్పందించి తగిన చర్యలు తీసుకునే ప్రయత్నాలు చేయగలరని ఆశిద్దాం.**

**-ఏ.యస్.ఆర్. మూర్తి, కాకినాడ**
**(99492-63287)**

# పోచరత్నం



వుద్దగిరి సత్యనారాయణ మూర్తి (Retired Senior Assistant in Agricultural Department) గారి ధర్మపత్ని శ్రీమతి పోచరత్నం (68) 12.02.2011 తేదీన బాబా దివ్య సన్నిధికి చేరినారు. 1954 సంవత్సరములో మెహెర్‌బాబాను తాడేపల్లిగూడెంలో దర్శనం చేసుకొన్న ధన్యురాలు. ఆమె చాలాసార్లు మెహెర్‌బాబా సమాధిని దర్శించుకున్నారు. చివరి సారిగా ఈ సంవత్సరం అక్టోబరు నెలలో సమాధికి వెళ్ళి వచ్చారు. ఆఖరి వరకు బాబా నామం చేసుకున్న ప్రేమికురాలు శ్రీమతి పోచరత్నం అని స్థానిక బాబా ప్రేమికులు పేర్కొన్నారు.

## వివాహం

శ్రీ రాజపుత్ర రాజారాం సింగ్, శ్రీమతి శివరాణిబాయి గార్ల పుత్రుడు చి॥ ధర్మేందర్ సింగ్ వివాహము చి॥ల॥సౌ॥ సుమాబాయితో 12.03.2011, రా॥ గం॥2.15 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.





# మెహెరాబాద్ ఆపరేషన్ థియేటర్ ప్రారంభం

మెహెరాబాద్‌లో బాబా ట్రస్టు నిర్వహిస్తున్న ఆసుపత్రిలో మినీ ఆపరేషన్ థియేటర్‌ను మెహెర్‌బాబా జన్మదినోత్సవం నాడు ఫిబ్రవరి 25న మ॥12 గంటలకు ట్రస్టు సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ లాంఛనంగా ప్రారంభించినట్లు ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకై బాబా ప్రేమికులు రు.7,15,257/- విరాళాల రూపంలో అందజేశారని ఆయన తెలిపారు. కాగా, మొత్తం ఖర్చు రు.5,75,027/- మాత్రం అయ్యిందని, మిగిలిన రు.1,40,230/- ట్రస్టువారి అక్కౌంటుకు జమ చేసినట్లు శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు.



## వివాహం

శ్రీమతి అత్తెల్లి విజయలక్ష్మి, శ్రీ బాలరాజ్ గార్ల పుత్రుడు చి॥ బాల చంద్రశేఖర్ వివాహము చి॥ల॥సౌ॥ శ్వేతవర్ధినితో రాజధాని గార్డెన్స్ వాసవి కన్నకా పరమేశ్వరి దేవాలయం ఎదురుగ, నాగోల్ రోడ్, దిల్‌సుఖ్‌నగర్‌లో 06.03.2011, ఉ॥ గం॥11.25 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

## వివాహం

శ్రీ కల్వకోట విజయ నర్సింహారావు & శ్రీ మతి మాధవి గార్ల పుత్రిక చి॥ల॥సౌ॥ స్నేహ మాధురి వివాహము చి॥ రఘురామ్‌తో 23.02.2011, ఉ॥ గం॥11.35 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు.

# అఖిల భారతీయ ప్రేమ సమ్మేళన్

**(నాగపూర్ నుంచి పి.యస్.కె. శర్మ)**

.పి.యస్.కె. శర్మ.. హైదరాబాద్ నాగపూర్‌లో అఖిల భారతీయ ప్రేమ సమ్మేళన్ 2011 మార్చి 5, 6 తేదీలలో ఘనంగా జరిగింది. సుమారు 2 వేల మంది ప్రేమికులు పలు ప్రాంతాలనుండి విచ్చేసారు. తెలుగువారు 25 మంది దాకా హాజరయ్యారు.

బాబా ట్రస్టు సభ్యులు, శ్రీ మెహెర్‌నాథ్, శ్రీ అన్నా ఖండాలే, వార్డ్‌పార్క్స్, జిలిపిల్‌వార్ మాధవరావ్, టోనీ బ్లెయర్, శ్రీమతి కీర్తి ఖన్నా, పి.సి. నిగం, శ్రీ బి. రామక్రిష్ణయ్య, తదితరులు అవతారుని సందేశాలపై ప్రసంగించారు.

ముందుగా మాణిక్ ఉబాలే, గోపీ అండ్ బృందం, రాంచంద్రన్, లక్ష్మణ్ పార్టీ తదితరులు భజనలు చేశారు. వీటితోపాటు రాజేంద్ర మెహెర్, ఝూన్సీ వారి కవ్వాళీ, అకోల్ సెంటర్ వారి నాటిక, అవతారుని జీవిత చరిత్రను క్లుప్తంగా వివరిస్తూ చలనచిత్రాన్ని ప్రదర్శించారు. అన్నింటికంటే మిన్నగా మార్చి 6న నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమం – **శోభాయాత్ర** ఉ. 7.15 నుండి 10 గంటల వరకు శోభాయమానంగా జరిగింది. ఆరు అశ్వాలపై జొరాస్టరు, రాముడు, కృష్ణుడు, జీసస్, మహమ్మద్, బుద్ధుడు అవతారమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్ళారు. వీటన్నింటికంటే ముందుగా మహారాష్ట్ర సాంప్రదాయ దుస్తులలో వున్న కొందరు ముదితలు తమ భుజాలపై కావిడిలో అవతార్ మెహెర్‌బాబా చిత్రాన్ని వుంచి ముందు వరుసలో వుండగా, హమీర్‌పూర్, మహారాష్ట్ర వాయిద్య బృందాల మేళ తాళాలతో బాబా నామ సంకీర్తన చేస్తూ సుమారు కిలోమీటరు పొడవున శోభా యాత్ర కడు రమ్యంగా కొనసాగింది. భక్తి పారవశ్యం ఉట్టిపడే ఆనాటి వాతావరణాన్ని చూసి తనివితీరా ఆనందించాల్సిందే తప్ప మాటలెన్నైనా తక్కువే. అనంతరం జరిగిన ప్రసంగాల సమయంలో ట్రస్టు సభ్యులు మెహెర్‌నాథ్ బాబా మండలి కబుర్లు గురించి చెప్పారు. ఆనాటి ఓ సంఘటన వివరిస్తూ, ఆ రోజున బాబా తాను వాడిన వస్తువులు ఒక్కొక్కటే దగ్గర్లో వున్న తన ప్రేమికులకు ఓ ప్రత్యేక బహుమతిగా ఇస్తున్నారు. ఆ సమయంలో అక్కడ బాబా ప్రేమికులు రావ్ సాహెబ్ కూడా వున్నారు. రావ్ సాహెబ్‌కి బాబా తాను

వాడిన ప్యాంటును బహుకరించారు. ఐతే రావ్ సాహెబ్ తనకి వద్దన్నాడు. సాద్రా కావాలా? అని అవతారుడు ఎంతో ప్రేమగా ఆయన్ని అడిగారు.

ఉహూ(.. అదీ వద్దన్నాడు రావ్ సాహెబ్..

మరి చిన్నా..చితకా .. ఏది కావాలో .. అడుగు ..ఇస్తానన్నారు ..బాబా..





బాబానే ఇంకా కొనసాగిస్తూ...ఇక్కడ వున్న వాటిల్లో ..నీకేం నచ్చుతుందో .. చూసి ..దాన్నే తీసుకో అని బాబా చాలా ఫ్రీ హ్యాండ్ ...రావ్ సాబ్‌కి ఇచ్చారు.

నాకేం వద్దంటే .. వద్దు అని భీష్మించాడు..రావ్‌జీ. బాబా ఊరుకున్నారా..? కారణం ఏమిటని నిలదీశారు.. దాంతో.. నేను వాడిన వస్తువులు తీసుకోడానికి ఇష్టపడనని తన మనస్సులో మాట రావ్‌జీ బాబాతో చెప్పేశాడు.

బాబా చాలా సంతోషించి, అక్కడే వున్న పాద్రీని పిలిచి.. ఆయన గారి మెడలో ..ఇదిగో .. ఈ పూలహారం వేయమని చమత్కరించారు.

దీంతో రావ్‌జీ ఖంగు తిన్నాడు. కొంత నిష్ఠూరంగా ముఖం పెట్టాడు.

దాంతో బాబా..ఏమీ లేదు నీ దుమ్ము దులుపుతున్నానన్నారు. నీ అహంభావమే నీపై వున్న దుమ్మూ–ధూళీ అని బాబా అన్నారు .

అర్ధం చేసుకున్న రావ్‌జీ వెంటనే నా దుమ్ము దులిపేసుకున్నాను.

ఇప్పుడు నీవేమిచ్చినా తీసుకుంటానని అన్నాడని, మెహెర్‌నాథ్ ఆనాటి మధుర క్షణాలు గుర్తుచేసుకున్నారు.

అలాగే శ్రీ అన్నా ఖండాలే, శ్రీమతి కీర్తి ఖన్నా తదితరులు ఎన్నో మరువలేని మనోరంజకమైన అవతారుని సందేశాలపై ఎంతో వివరంగా ప్రసంగించారు. వ

మన ప్రాంతాల్లో జరిగే సహవాస్‌లతో పాటు, ఇతర ప్రాంతాలలో జరిగే ప్రేమిక సమ్మేళన్‌లకు వీలు చిక్కితే తప్పక వెళ్ళాలనుకోవడం ముదావహం. ఎందుకంటారా...ఒక్కో ప్రాంతంలో నిర్వహించిన సహవాస్ ఒక్కో అనుభూతిని అందిస్తుందని మా అభిభావన

**క్రొత్త పుస్తకం**

# హజరత్ బాబాజాన్ దివ్య చరిత్ర

చరణ్ జనమంచి రాసిన హజరత్ బాబాజాన్ దివ్య చరిత్రను ఇటీవల మెహెరాబాద్‌లో జరిగిన అమరతిథిలో ట్రస్టీ సభ్యులు శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరీ అవిష్కరించారు.

తాను సద్గురువుల సచ్చరిత్రలు సేకరిస్తున్నానని బాబా జాన్ గురించి తెలుగులో రచనలు ఏమీ లేవని తెలిసి, తాను ఆ కార్యక్రమం చేపట్టానని రచయిత చెప్పారు.

హజ్రత్ బాబాజాన్‌కు సంబందించి సంక్షిప్త చరిత్ర ఈ చిన్ని పుస్తకంలో చక్కగా లభిస్తుంది. పుస్తక మూల్యం– రూ.30/–

**ప్రతుల కోసం** – కోటంరాజు సుధాకర్, హౌస్ నెం.1–9–129/16/1/బి/3, రాం నగర్ కమూనిటీ హాల్ ఎదురుగా, రాంనగర్, హైదరాబద్ – 20

# అవతార్ మెహెర్‌బాబా జన్మదిన వేడుకలు

అవతార్ మెహెర్‌బాబా జన్మదినవేడుకలు ఫిబ్రవరి 25న ఘనంగా జరుపుకుంటున్నట్లు గుంటూరు సెంటర్ నుండి శ్రీ బి.డి.నరసింహారావు, అలాగే నరసరావుపేటు నుండి శ్రీ వంకాయల అచ్చుతరావు, శ్రీ నాగసరపు విజయ్ కుమార్,తూర్పు గోదావరి జిల్లా మల్కిపురంలో శ్రీ ఆర్.వి.ఎన్.ఎస్. రాజు, రాజమండ్రి సెంటర్ కార్యదర్శి శ్రీ కె. మహేష్‌కుమార్ బాబా జన్మదినోత్సవాలు ఫిబ్రవరి 25న ఘనంగా తమ సెంటర్‌లో జరుపుతున్నట్లు కార్యక్రమ వివరాలు తెలియజేసే ఆహ్వాన పత్రికలు పంపారు.

జంటనగరాలలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి బాబా సెంటర్‌లలో బాబావారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. భజనలు, లఘు నాటిక ప్రదర్శనలు, ప్రేమ విందులు ఘనంగా ఏర్పాటు చేశారు.

# చల్లపల్లి సెంటర్‌లో

చల్లపల్లి సెంటర్‌లో ఫిబ్రవరి 1 నుండి 25వ తేదీ దాకా బాబావారి 117 వ జన్మదినోత్సవాలు ఘనంగా జరిపినట్లు అధ్యక్షులు శ్రీ చుండూరి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భజనలు, ప్రసంగములు, బుర్రకథ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బాబా ప్రేమికులు శ్రీయుతులు కోసూరు మురళీ కృష్ణారావు, యం. దుర్గాప్రసాద్, సి.హెచ్. యన్.వి. సీతారామయ్య, బి.వి. సుబ్బారావు, డా. కేశవరావు, కె. వెంకట్రావ్, ప్రసన్న కుమార్, వెంకట్ అండ్ బుర్రకథ బృందం, శ్రీమతి బాల సీతాదేవి, శ్రీమతి యస్. సుమిత్ర, శ్రీమతి కె. సులోచన తదితరులు బాబా సందేశాలపై ప్రంగించారు.

# విజయనగరం బాబా సెంటర్లో

విజయనగరం సెంటర్లో బాబా జన్మదినోత్సవాలు 2011 ఫిబ్రవరి 4 నుండి 28 వరకూ ఘనంగా నిర్వహించినట్లు శ్రీ సి.వై.చింతామణి తెలిపారు. బాబా ప్రేమ సందేశాలపై శ్రీ కె. వెంకట్రావు, శ్రీ అఘోరపతి, శ్రీ కె.వి. రమణమూర్తి, శ్రీ క్రోవి రామారావు, శ్రీమతి ఉషా కుమారి తదితరులు ప్రసంగించారు. ఫిబ్రవరి 25న పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ చేశామని శ్రీ చింతామణి తెలిపారు.





# జి. సింగడాం కేంద్రంలో

జి. సింగడాం కేంద్రంలో బాబా జన్మదినమైన ఫిబ్రవరి 25న తెల్లవారుఝామున 5 గంటలకు జన్మకాలిక ప్రార్ధనలు, కేక్ కటింగ్, నగరసంకీర్తన, సప్తవర్ణ పతాక అవిష్కరణ, బాబా సంకీర్తనలు జరుపుకున్నామని సెంటర్ అధ్యక్షులు శ్రీ డి. ఆర్. కె. గోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి దున్నా సావిత్రమ్మ, శ్రీ సిరుగుడి గోవిందరావు, వెంకట జగదీశ్వరరావు, సంతోష్, చంద్రశేఖర్, సంగాం జయలక్ష్మి, సూరుడమ్మ, ఈశ్వరమ్మ, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్ధులకు పుస్తకాలు, పెన్నులు, రోగులకు పండ్లు పంపిణీ చేసినట్లు శ్రీ గోపాలరావు తెలిపారు.

# శ్రీకాకుళం కేంద్రంలో

శ్రీకాకుళం సెంటర్‌లో 2011 జనవరి నుండి 55 రోజులపాటు బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు కార్యదర్శి శ్రీ పి.వి. రంగ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25న తెల్లవారుఝామున 4.30 ని. నుండి జన్మదిన కాలిక ప్రార్ధనలు, సంకీర్తనలు, 117 జ్యోతుల కాంతులలో 200 మంది ప్రేమికుల సంకీర్తన జరిగింది. అనంతరం శ్రీమత పొట్నూరు కళావతి సప్తవర్ణ పతాకావిష్కరణ చేసి సహవాస్ కార్యక్రమాలను ప్రారంభించారు.

ముందుగా నగర వీధుల గుండా అవతారుని చిత్రపటంతో నగరసంకీర్తన నిర్వహించడమైంది. శ్రీ సి.జి. శర్మ, విశాఖపట్నం, శ్రీ ఎస్.వి. సత్యనారాయణ బాబా సందేశాలపై ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రుల్లోని రోగులకు , వికలాంగులకు పండ్లు పంచిపెట్టినట్లు, స్కూలు విద్యార్ధులకు నాటిక ప్రదర్శనలు శ్రీ వి. కామేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు శ్రీ రంగ ప్రసాదరావు తెలిపారు.

# ముంబాయిలో

ముంబాయిలో బాబా జన్మదినోత్సవాల్లో భాగంగా శ్రీ ఇవటూరి వీరభద్రరావు S/o ఐ.వి. సన్యాసిరాజు, యు. మెహెర్ కుమార్, S/o యు.వి. రమణ మూర్తి, శ్రీ కె.రవి కుమార్ S/o సుబ్రహమణ్యం, శ్రీ ఎం.ఆర్.మూర్తి, శ్రీమతి సుజాత& సురేంద్ర గృహాలలో బాబా సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు శ్రీ సన్యాసిరాజు, ముంబాయి తెలిపారు.

# తాడేపల్లిగూడెం - రామారావుపేట కేంద్రంలో

తాడేపల్లిగూడెం - రామారావుపేట కేంద్రంలో 2011 జనవరి నుండి ఫిబ్రవరి 25 దాకా బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు డా. వై. విజయసారధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 55 రోజులలో ఒక్కొక్క ప్రేమికుని ఇంటిలో సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించామని, బాబా ప్రేమ సందేశాలపై ప్రసంగాలు, భజనలు, చలనచిత్ర ప్రదర్శనలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 25న బాబా జన్మదినం రోజున తెల్లవారుఝామున 4 గంటల నుండి పలు విశేష కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరనాధ్ బాబా, శ్రీమతి సూర్యకుమారి, శ్రీ జి. శ్రీనివాసరావు దంపతులు, ఆర్టీసీ డిపో మేనేజర్, శ్రీ వెంకటేశ్వరరావు తదితరులు ఎందరో బాబా ప్రేమికులు పాల్గొన్నారు. కాగా, మెహెరాబాద్ నుండి శ్రీ టి.కె. రామానుజం ముఖ్య అతిథిగా పాల్గొని బాబా సందేశాలపై ప్రసంగించారని డా. విజయసారధి తెలిపారు.

# శ్రీ దేవదాస్ విరాళం

శ్రీ కె.దేవదాస్, హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ బాబా సెంటర్‌కు రూ.3 లక్షల విరాళంగా ప్రకటించారు. ఈ నగదుపై వచ్చే వడ్డీని బాబా కార్యక్రమాల్లో వినియోగించవల్సిందిగా కోరినట్లు వారి కుమారుడు శ్రీ రమణ తెలిపారు.

# గోదావరి ఖనిలో

అవతార్ మెహెర్‌బాబా వారి 117వ జన్మదిన వేడుకలు గోదావరి ఖనిలో 25.02.2011 శుక్రవారం రోజున ఉదయం 5 గంటలకు హారతి ఉ॥8.35 ని॥ లకు సప్తవర్ణ పతాక ఆవిష్కరణ ఉ॥ 8.45 ని॥లకు ధుని వెలిగించు కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు శ్రీ యు. రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 9.05 గంటలకు బ్రహ్మాండమైన ఊరేగింపు. సా॥ 6.05 ని॥ల నుండి బర్త్‌డే కేక్ కటింగ్, సా॥ 6.55 ని॥లకు వికలాంగులకు వస్త్రముల పంపిణి, సా॥ 7.05 ని॥ ల నుండి 7.35 ని॥ల వరకు అవతార్ మెహెర్‌బాబా సెంటర్ గోదావరి ఖని భక్త బృందంచే భజన సా॥ 8.05 ని॥ల నుండి 8.35 ని॥ల వరకు కరీంనగర్, కె. సత్యనారాయణ మరియు బి.లక్ష్మన్ గారిచే భజన నిర్వహించడమైనది.

ఈ ఏడాది మెహెరాబాద్ అమరతిథి, ఝాన్సీ, న్యూ ఢిల్లీలలో జరిగిన అతిపెద్ద సహవాస్ కార్యక్రమాలకు గోదావరిఖని సెంటర్ నుండి 30 మంది హాజరయినారని శ్రీ రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు.





# తెట్టెకుంట, సిరిసిల్లా సెంటర్లలో

తెట్టెకుంట, సిరిసిల్లా సెంటర్లలో బాబా జన్మదినోత్సవాలు ఫిబ్రవరి 25న ఘనంగా ఏర్పాటుచేశామని శ్రీ డి. ప్రభాకర రావు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు వెయ్యిమంది బాబా ప్రేమికులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు శ్రీ రావు తెలిపారు. శ్రీ గర్రెపెల్లి సత్తయ్య, శ్రీ బద్దేపూరి బాలయ్య, కె. రామచంద్రం, శ్రీ బి. శంకరం తదితరులు పాల్గొన్నారని శ్రీ దుగ్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

# జోగిపేట సెంటర్‌లో

మెదక్ జిల్లాలోని జోగిపేట సెంటర్ 42వ వార్షికోత్సవాన్ని, అవతారుని 117వ జన్మ దిన వేడుకలను 2011 ఫిబ్రవరి 25న ఘనంగా జరుపుకున్నట్లు స్థానిక సెంటర్ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లవారుఝాముననే జోగిపేట సెంటర్ నుండి గ్రామంలోని ప్రధాన రహదారుల గుండా అవతారుని చిత్రపటంతో పాటు బ్యాండు మేళాలతో అవతారుని నామజపం స్మరిస్తూ ఘనంగా నిర్వహించినట్లు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు గ్రామ ప్రజలందరికీ ముందుగా తెలియజేసి వారందరి సహాయం తీసుకున్నామని ఆయన తెలిపారు.

# పావగడ సెంటర్‌లో

పావగడ బాబా సెంటర్‌లో బాబావారి 117వ జన్మదిన వేడుకలు భజనలు, నృత్యాలు, బాబా సందేశాలపై ప్రసంగాలు, నగర సంకీర్తనలతో అత్యంత రమణీయంగా జరుపుకున్నట్లు, కార్యదర్శి శ్రీ నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. బాబావారి జన్మదినమైన ఫిబ్రవరి 25 ఉదయం 3.30 నుండి 4.30 వరకూ , తిరిగి ఉ. 9.30 నుండి 11.30 దాకా బాబా వారి చిత్ర పటంతో పావగడ పట్టణంలో నగర సంకీర్తన నిర్వహించామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో హిందూపూర్, కదిరి, అనంతపురం, చిలమత్తూరు, పెనుగొండ, సెంటర్‌లనుండి ఎందరో బాబా ప్రేమికులు హాజరయ్యారు. శ్రీయుతులు రాం కుమార్, నీలకంతప్ప, శ్రీనివాస్, సాంబశివరావు, బాబా సందేశాలపై ప్రసంగించారు.

కుమారి మెహెర్ తేజిత, లత, ప్రియాంక, సుధ, అరుణ, మీనాక్షి, రాధ, పద్మ, అలాగే, చి. మెహెరానంద్, మెహెర్ శివ, మెహెర్‌వాన్, మెహెర్ సునీల్, చక్కని అభినయంతో నత్యాలు, సంగీత భరిత అవతారుని భజనలు చేశారని శ్రీ నాగభుషణం తెలిపారు.

## మంచిర్యాల సెంటర్‌లో

బాబా జన్మదినోత్సవాల సందర్భంగా బాబా ప్రేమికుల ఇళ్ళలో సత్సంగ్ నిర్వహించినట్లు, ఫిబ్రవరి 25న జన్మదినోత్సవాలను, కేక్ కటింగ్, ధునితో ఘనంగా జరుపుకున్నట్లు శ్రీ భైసా బాలాజీ సింగ్ (కార్యదర్శి) ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజాం సెంటర్‌లో

అవతారుని జన్మదినోత్సవాలు శ్రీకాకుళం జిల్లా రాజాంలో ఘనంగా జరిపినట్లు కార్యదర్శి శ్రీ పి.వి.రమణమూర్తి తెలిపారు. స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ శశిభూషణరావు సప్తవర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. భాగ్యలక్ష్మి బర్త్ డే కేక్ కట్ చేశారని శ్రీ రమణ మూర్తి తెలిపారు.

## ఆంధ్రారెస్టుహౌసులో అదనపు గదుల నిర్మాణం

ఆంధ్రా రెస్టుహౌసులో మెత్తం 200 మందికి వసతి కల్గించే రీతిలో ప్రస్తుత డైనింగ్ హాలుపై మొదటి అంతస్థు నిర్మాణం రూ.6,65,33/- ఖర్చుతో చేపట్టినట్లు శ్రీ వై.యస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు.కాగా, రెస్టుహౌస్ నిర్వహణకై రూ.5,53,696/- అదనపు ఖర్చు అయ్యిందని, ఏతావాతా, ఈ ఏడాది ఇప్పటి దాకా ఆంధ్రా రెస్టుహౌసుకు మొత్తం రూ.12,19,027/- నికర లోటు బడ్జెట్‌తో వుందని- జమాఖర్చుల వివరాలతో కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

ఇటీవల జరిగిన 42వ అమరతిథిలో బాబా ప్రేమికులు సుమారు 200 మందికి పైగా రెస్టుహౌసులో ఎంతో ఆనందంగా వసతి పొందారు. అలాగే, మరెందరో వృద్ధులు, అనారోగ్యంగా వున్నవారు సయితం ఇక్కడ వసతి పొందారని, బాబా ప్రేమికులు పేర్కొన్నారు. బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో తమ స్థోమతకొద్దీ విరాళాలు పంపవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై.యస్. రావు బాబా ప్రేమికులను కోరుతున్నారు. మరీ ముఖ్యంగా, బాబా ప్రేమికులు కనీసం రూ.25 వేలు చొప్పున చెల్లించి జీవిత సభ్యులు కావల్సిందిగా శ్రీ వై.యస్. రావ్ కోరుతున్నారు.

కనీసం 50 మంది నూతన జీవిత సభ్యులుగా చేరితే, రెస్టుహౌసు నిర్వాహణ భాధ్యత సుళువు కాగలదని ఆయన అభిప్రాయపడ్డారు. మరిన్ని వివరాలకు వై.ఎస్.రావు (09848111671) సంప్రదించగలరు.








## న మే భక్తః ప్రణశ్యతి

మెహెర్‌బాబా సందేశాలను తమ నిత్య జీవన విధానంలో అమలుచేసి ధన్యులైన బాబా ప్రేమికుల జీవనరేఖా చిత్రాలను ఈ గ్రంథంలో రేఖామాత్రంగా వివరించడమైంది.

ప్రతి ఒక్కరూ తప్పక చదవి చదివించాల్సి గ్రంథం. అంతేకాదు, పలువురికి బహుమతిగా అందిచదించదగినదని పలువురి బాబా ప్రేమికుల అభిప్రాయం. మీ స్నేహితులలో కొందరికైనా ఈ పుస్తకాన్ని అందజేయవల్సింది.

ఈ పుస్తకాలను కొరియర్ సర్వీసులో పంపడమౌతుంది.

ప్రతి ఖరీదు. రూ. 150.

మరిన్ని వివరాలకు మొబైల్.. 0995 955 3218 తో సంప్రదించగలరు. ❋

## పెమ్మరాజు కృష్ణారావు ఆకస్మిక మృతి

శ్రీ పెమ్మరాజు కృష్ణారావు, ఏలూరు, 2011 ఫిబ్రవరి 15న బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. శ్రీ కృష్ణారావు మృధుబాషి. బాబా ప్రేమికులతో కలివిడిగా వుంటూ, అందరినీ పేరు పేరునా ప్రేమగా పలకరించే అరుదైన వ్యక్తిత్వం ఆయన సొంతం. ఇటీవల కొంతకాలంగా ఆయన **'సర్వీస్ టు గాడ్'** అనే నినాదాన్ని వల్లెవేస్తూ, తన తుదిశ్వాస మెహెరాబాద్‌లో విడువాలని అకాంక్షించారు.



అవతారుని 42వ అమరతిథిలో పాల్గొని ఏలూరు తిరిగి వచ్చిన కృష్ణారావు ఆరోగ్యంగా అందరితో మాట్లాడుతూనే, సొంత వ్యవహారాలపై ఫిబ్రవరి 15న ద్వారకా తిరుమల వెళ్ళి, అక్కడే సునాయాసంగా బాబా నామస్మరణలో తుదిశ్వాస విడిచారు. ఇది ఎవరూ ఊహించనిది. అవతారుడు ఆకస్మికంగా తనలో ఐక్యం చేసుకున్నారని భావించాలి.

ఈ సమయాన ఆయన కుటుంబ సభ్యులందరికీ మెహెర్‌బాబా పత్రిక పాఠకులందరి పక్షాన **జై మెహెర్‌బాబా** తెలియజేస్తున్నాము. ❋

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

అతనికి సంగీతం అంటే చాలా యిష్టం. తరుచుగా పాడుతూ నృత్యం చేస్తూ ఉండేవాడు. ఈ మస్తుల దృష్టిని ఆకర్షించేందుకు ఒకాయన్ని రోజుకి రెండు మూడు గంటల సేపు సంగీతం పాడమని నియోగించారు. అలాంటప్పుడు చిన్న స్వామి పరవశించిపోయి నాట్యం చేస్తూ ఆధ్యాత్మిక తన్మయత్వంలో ఒక్కొక్కపుడు, స్పృహతప్పి కిందపడిపోయేవాడు. అందుకని ఎప్పుడు కిందపడిపోయి తన వృద్ధదేహంలోని ఎముకలు విరగ్గొట్టుకుంటాడో అని ఎవరైనా అతనిని ఎప్పుడూ కనిపెట్టి వుండాలి. అలాంటప్పుడల్లా అజ్మర్‌ఖాజా మోయినుద్దీన్ ఛిష్టీకూడా ఇలాగే నృత్యంచేస్తూ తన్మయత్వం చెందేవాడని బాబా చెప్తుతూంటారు. వయసులో పెద్దవాడైనా చిన్నస్వామి పదేళ్ళ పిల్లవాడిలా అల్లరి చేస్తూండే వాడు. ఒక రోజున తోటగోడ మీదనుంచి గంతువేద్దామని ప్రయత్నించేసరికి పెదవి బ్రద్దలవగా అది కుట్టవలసి వచ్చింది. రెండుమూడు కుట్లుపడ్డాయి. సూదితో గుచ్చి కుడుతుంటే అసలు బాదపడుతూన్నట్టే కనిపించలేదు అతడు. చిన్నస్వామి వినోదం కలిగించే ప్రేమపాత్రుడు. కాని, జమాలీ జలాలీ వైఖరులు కలిగిన ఉన్నతమైన మహబూబీ మస్తు అయిన షరియత్‌ఖాన్ యొక్క తుదమొదలు లేకుండా పొంగుతున్న నిరంతరోత్సహంతో అతను తులతూగలేడు.మైసూరు రాష్ట్రంలో వాయవ్యభాగంలో ఉన్న చిక్‌మాగులూరులో మొట్టమొదట షరియత్ ఖాన్‌ని కలుసుకున్నారు. చిక్‌మాగులూరులో సూర్యరశ్మితో నిండిన వీధులలో నడుస్తూ కళ్ళు పైకి ఎత్తగానే ఊరివెనుక పచ్చటి అడవులతో నిండిన కొండలు కనపడతాయి. అతనిని బెంగుళూరు ఆశ్రమానికి తీసుకువచ్చేరు. అతడూ చిన్న స్వామి ఈ యిద్దరు ఆశ్రమాన్ని సెలయేరులా గలగల మంటూ చైతన్యవంతంగా ఉంచేవాడు. షరియత్ ఖానంటే అందరికీ ఇష్టముండేది కాదు. ఎందుచేతనంటే అతని నోరెప్పుడూ ఊరుకునేదికాదు. అస్తమానం తెల్లవారి లేచింది లగాయతు రాత్రి పడుకునేదాకా పాడుతూనో నాట్యం చేస్తూనో ఉండేవాడు. అతడు పొట్టిగా చక్కగా ఉండే యువకుడు. ఎప్పుడూ ఒక పనికిరాని పాత ఊలుటోపీ పెట్టుకునే వాడు. బహుమతి కప్పులకి రెండువైపులా పట్టుకొనేవి ఉంటాయే అలా తన రెండు చెవులూ బయటకు వచ్చేలా నెత్తిమీద అదుముకొని పెట్టుకొనేవాడు ఆ టోపి, అతనికి ఊరికే ఎడతెరిపిలేకుండా, అర్థంలేకుండా వాగడమంటే యిష్టం. ఆ మాటలు ఒకదాన్ని ఒకటి తరుముకొస్తున్నట్టు రాలిన ఆకులు గాలికి కొట్టుకుపోతూన్నట్టు ఓ క్రమం లేకుండా నోట్లోంచి వస్తూనే వుంటాయి. ఎప్పుడూ ఒకే మాట మళ్ళీ మళ్ళీ అంటూండం అతనికి యిష్టం. ఆ మాటేమిటంటే 'షరియత్' అందుకే అతనికా పేరు వచ్చింది. ఇతర మాటలతో ఈ మాటచేర్చి కలగా పులగంచేసి వెనకా ముందూ అనేక రకాలుగా తిప్పి తిప్పి ఉచ్చరిస్తూంటే తలాతోకా వుండదు. ఆ మాట్లాడే దానికి. ఎవరికీ అది అర్థంకాదు.





చిక్ మాగులూరు నుంచి మొదట్లో అతన్ని తీసుకువచ్చినప్పుడు అతని పేరడిగితే "షరియత్" అని జవాబిచ్చేడు. తరువాత అతనికి తొమ్మిది లక్షలమంది భార్యలు, తొమ్మిది లక్షలమంది పిల్లలూ ఉన్నారనే వాడు.వాళ్ళంతా ఎక్కడున్నారంటే "షరియత్" అని చెప్పేవాడు. ఉన్నట్లుండి ఓ పాట అందుకొనేవాడు. అది ఒకేమాట. అనేకసార్లు వచ్చేదిగాను ఒకే వరసలోనూ ఉంటూండేది. అతడికి నాట్యం అంటే చాలా యిష్టం. కాళ్లకి గజ్జలు కట్టుకుని గిర్రుమని తిరుగుతూ పాడుతూ చుఱుకుగా గంతులు వేస్తూండేవాడు. ఎంతో ఆపాయ్యంతోనూ ఎంతో సాధువుగానూ ఎప్పుడూ మంచి ఉల్లాసంగానూ ఉండేవాడు. బెంగుళూరులోగాని, మెహెరాబాద్‌లోగాని రాంచిలోగాని ఉన్నన్నాళ్ళూ ఎప్పుడో ఒకటి రెండుమార్లు మాత్రం ఈ వైఖరి మారిందేమోగాని, మిగతా సమయాల్లో ఎప్పుడూ పైన చెప్పినరీతిగా ఉండేవాడు. ఇంకా కొంతమంది ఆశ్రమవాసులుండేవారు గాని వాళ్ళు మందంగాను ఉండేవారు. వాళ్ళ వివరాలు కావాలంటే చదువరులు అనుబంధం చూడాలి.ఆ ఆశ్రమంలో ఆకర్షవంతమైనవి రెండు ప్రదేశాలుండేవి. ప్రతి రోజూ గాయకుడు పాడేపాటలు వినడానికి వచ్చి బాబా చుట్టూచేరి కూర్చునే పాక వకటి. రెండోది "మస్తుహోటలు", మస్తులకి ఎప్పుడు కావాలంటే అప్పుడు టీ, సిగరెట్లు, బీడీలు, తమలపాకులు ఇస్తూంటారు. ఈ హోటల్లో కావాలనీ ఈ హోటల్లో అన్నీకూడా అశ్రద్ధతో అమర్చ బడినట్లున్నాయి. బల్లలూ బెంచీలు కుంటివి, స్తంభాలు వంకరవి. పైకప్పు కిందుగా ఉండేది. ఇవన్నీ రోజూ ఆమస్తులు వచ్చి టీ వగైరా తీసుకోడానికి ఇష్టపడేటట్లుగా వారికి తగినట్లుగా నీచంగాను దరిద్రంగానూ తయారుచేశారు.

ఇలాంటి టీ దుకాణాలు ఇండియా నగరాల్లో సర్వసాధారణంగా ఉంటాయి. ఈ మస్తులకి ఆశ్రమంలో ఉన్నప్పుడు ఉండే నిర్భంధాలు తొలగించి కొంతసేపు స్వేచ్ఛ యివ్వడం కోసం ఏర్పడింది ఈ హోటలు. మస్తుల వింతకోరికలు తీర్చడానికి సులభంగా వాళ్ళు ఈ వాతావరణంలో ఆనందించడానికి బాబా ఈ ఏర్పాటు చేశారు.అసలు ఏ ప్రేరేపణతో బాబా దైవోనమత్తులయిన ఈ మస్తులను ఇండియాలో అన్ని మూలలా వెతికి వేటాడి పట్టుకొని తీసికొని వచ్చారో, తీసికొనివచ్చి తల్లీ తండ్రీ కంటె ఎక్కువగా లాలించి పాలించేరో, మంచి నమ్మకమైన సేవకుడు కంటే ఎక్కువగా సేవచేశారో చెప్ప లేము. ఎంచేతంటే చూడండి బాబా వాళ్ళకి ఎంత చిన్న కోరికైనా కనుక్కుని ఏది కావలిస్తే అది ఇవ్వడమేకాక, స్వయంగా వాళ్ళకి ప్రతీ మస్తుకి క్షవరంచేసి, స్నానం చేయించి, అన్నంపెట్టి, బట్టలుకట్టి ఆయన చేతులతో ఆయన మృదువుగా చక్కగా అన్ని పనులూ చేస్తారు. ప్రతీపని ఎంత సంతోషంతో, ప్రేమతో, నవ్విస్తూ చేస్తారో ఎంత మొద్దైనా చూసేవాడికి ఆయన నిస్వార్థ సేవలోని అందము ఆనందం కలుగజేయక మానదు. అయితేయేం మన కర్మ పై పై నించి బాబా యొక్క బాహ్య చేష్టలనే చూడగలంగాని అంతర్యంలో అందులో ఇమిడి ఉన్న ఆధ్యాత్మిక సౌందర్య రహస్యం మన గుడ్డి కళ్ళకు కనిపించదు. *– సశేషం*

# జీవిత సభ్యత్వం

## 2010 డిశంబరు -2011 జనవరి నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | మార్చి 2011 | యం. రామకృష్ణా రావు, హైదరాబాద్ | రు. 1000.00 |
| 2. | మార్చి 2011 | సి. హెచ్. నిజయలక్ష్మి,తిరుపతి, | రు. 1000.00 |
| 3. | మార్చి 2011 | యస్.పి.యస్.యన్. మూర్తి, హైద్రాబాద్ | రు. 1000.00 |
| 3. | మార్చి 2011 | యస్. గంగాధర్, నిజామాబాద్ | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 3500.00** |

## జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/- 5) మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది. 6) బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్:** **మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ,**
**సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.**

# మండలి ప్రార్థన

**ప్రియ దైవమా!**

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము. మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.





# ప్రభుస్తుతి

*ప్రభుస్తుతి*

*ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.
మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,
అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.*